# Telugu Jyothi

**A Literary Magazine from**
**The Telugu Fine Arts Society**

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfasnj.org | July - August 2016 | http://www.telugujyothi.com




# WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# Yes, WE ARE GROWING

# Yes, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

**www.ThevanTheivakumar.com**

EOE.M/F/D/V

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 33 సంచిక: 4

**జూలై – ఆగస్టు** 2016



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Guru Alampalli***
23 Harold Ave
Edison, NJ08820
(732) 277-8870
president@tfas.net

**Vice-President**
***Madhu Anna***
1105 New Dover Road
Edison., NJ 08820
(201) 647-5447
vicepresident@tfas.net

**Secretary**
***Sreedevi Jagarlamudi***
13 Julie Coart
Somerset, NJ 08873
(732) 470-7055
secretary@tfas.net

**Treasurer**
***Ranga Madisetty***
5 Woodbury Ct
Edison., NJ 08820
(973) 207-0132
treasurer@tfas.net

**Annual Events**
***Indira Vangala***
(908) 692-9346
events@tfas.net

**Youth Services**
***Renu Tadepalli***
(848) 248-7285
youth@tfas.net

**Membership Services**
***Satya Nemana***
79 Oak Creek Rd,
East Windsor, NJ 08520
(732) 762-7104
membership@tfas.net

**IT Services:**
***Srinivas Bharthavarapu***
(347) 668-9861
info@tfas.net

**Community Affairs:**
***V. Vidya Sagar Ammu***
(732) 539-2848
community@tfas.net

**Advisors**
Dr. Ramakrishna Seethala
Anand Paluri
Ram Kolluri

**Past Editor**
Dr. Murty Bhavaraj

**Founder Editor:**
Late Dr. Kidambi Raghunath



**Editor: Diwakar Peri**, Phone (732) 329-3464
Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or editor@telugujyothi.com

**Associate Editors: Radha Kasinadhuni** - Essays; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems; **Bhavaraju Bharati** – Youth & Community News; **Anantha Sudhaker Uppala** Production Support**;**
**Sreedevi Jagarlamudi** and **Renu Tadepalli** representing TFAS Board of Trustees.


## మా మాట

"ధ్యేయం సాధించే దాకా ప్రయత్నం విడిచిపెట్టద్ద"న్నది స్కూల్ కుర్రాడికయినా, సి.ఇ.ఓ కయినా సమానంగా వర్తిస్తుంది. వ్యక్తిత్వవికాసనిపుణులు తరచుగా చెప్పే ఈ మాట ఈనెల మంచిమాట భర్తృహరి సుభాషితం. ఈ రకమయిన మంచి మాటలు మన ఆర్షవాఙ్మయంలో మెండుగా వున్నాయి. తవ్వి తీసుకోవడం మన వంతు. కవిత్వం అంటే "అసంకల్పితంగా పొంగివచ్చే మనోభావాల వెల్లువ. అది ప్రశాంతమయిన అంతఃచేతనలోంచి పెల్లుబికే భావోద్వేగస్మృతుల ఝురీప్రవాహం" అన్న వర్డ్స్-వర్త్ మాటల్లో ఎంతయినా నిజంవుంది. కథల్నీ, నవలల్నీ అర్థం చేసుకున్నంత త్వరగా కవిత్వాన్ని అర్థంచేసుకోవటం కష్టం. తెలుగు జ్యోతి ఔత్సాహిక కవి(యిత్రు)ల కోసం ఈ సంచికలో కొన్ని ప్రసిద్ధిపొందిన కవుల కవితల్ని, ఆ కవితలపై సమర్ధులయినవారి విశ్లేషణలని ప్రచురించాం. ఇది మన పాఠక రచయిత(త్రు)లకు కొత్త ఉత్సాహాన్నిస్తుందని మా ఆశ. క్లుప్తంగా సూటిగా చెప్పడం క్లిష్టమయిన కళ. అది పద్య రూపంలో అయితే మరీ కష్టం. సర్పయాగం చేయమని జనమేజయునికి ఉదంకుడు ఎలా చెప్పాడో మనకి చాల క్లుప్తంగా, సూటిగా చెపుతాడు నన్నయ . ఈ పద్యానికి "నాకు నచ్చిన పద్యం"లో రాధా కాశీనాధుని చక్కటి వ్యాఖ్యానం చేసారు. వయసు మళ్ళిన దశలో ఈ దేశం వచ్చిన మన తల్లితండ్రులు ఎదుర్కొనే సమస్యలు, వారికీ – మనకీ కూడా కొన్ని మంచి మాటలు డా. ఉమ ఇయ్యుణ్ణి గారి రచన. మనం వాస్తవాలు గుర్తించకుండా మన చుట్టూ ఉన్నవారిపై తప్పుడు అభిప్రాయాల్ని ఎర్పరచుకోవడం ఎంత తప్పో శ్రీమతి శ్యామలగారి కధ "కనువిప్పు" మనకి చెపుతుంది. ఇంకా చిన్నారి చిన్మయి కవిత (దానితో ప్రచురించిన ఆర్ట్ వర్క్), చి. కన్న తన స్వహస్తాలతో వ్రాసిన లేఖ ప్రచురించాము. మీరు మీ రచనలను పోస్టు ద్వారా మాకు పంపినపుడు మీ ఈ-మెయిలు ఐ.డి. కూడా జత చేయండి. తెలుగు జ్యోతి ఎడిటర్ ఈ-మెయిలు ఐ.డి. మారినది. పైన కొత్త ఈమెయిలు ఐ.డి. గమనించగలరు. మీ అభిప్రాయాల్ని మాకు తెలియ చేస్తారని ఆశిస్తూ ...

భవదీయుడు దివాకర్ పేరి

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| అధ్యక్షులవారి సందేశం | 4 |
| ఒక మంచి మాట "తెలుగు జ్యోతి" | 6 |
| నాకు నచ్చిన పద్యం శ్రీమతి కాశీనాధుని రాధ | 7 |
| పరహితమే పరమ ధర్మము శ్రీ దీవి సుబ్బారావు | 9 |
| అమ్మమ్మాస్ & బామ్మాస్... డా. ఉమ ఇయ్యుణ్ణి | 10 |
| కనువిప్పు శ్రీమతి శ్యామలాదేవి దశిక | 12 |
| ఈ సంచికలో ప్రచురించిన కవితా విశ్లేషణ ల గురించి ... | 20 |
| ... ఆబ్స్ట్రాక్ట్ చిత్రకారుడు అజంతా శ్రీ చేపూరు సుబ్బారావు | 21 |
| అగ్ని స్పర్శ అజంతా | 25 |
| రోడ్లకు నమస్కారం అజంతా | 26 |
| తిలక్ కవిత - "నవత కవిత" డా. వైదేహి శశిధర్ | 29 |
| నవత కవిత కీ. శే. శ్రీ బాల గంగాధర తిలక్ | 31 |
| నయాగరా - ... తొలిమజిలీ శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం | 32 |
| మన్యంలో కీ.శే. శ్రీ కుందుర్తి ఆంజనేయులు | 35 |
| నయాగరా" గురించి కుందుర్తి మాటల్లో ... | 36 |
| Spring is King చి. చిన్మయి చిట్టమూరి | 37 |
| కన్న కలము చి. కన్న | 37 |
| సెక్రటరీ రిపోర్ట్ శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి | 38 |


కవర్ పేజీ: "స్వతంత్ర భారత సాకార కర్తలు" (అంతర్జాలం)


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Dear TFAS Family Members and Supporters,

Greetings! Hope everyone had a great summer! It has been 4 months since new TFAS executive committee took over during our 2016-Ugadi function in April. In last 4 months we organized three successful events like Meditation workshop with over 125 plus people on June 12th, the famous and well know Satavadani Dr Garikipati Narasimha Rao’s pravachanam on August 15th and TFAS summer Family picnic on August 20th 2016.

A very big turnout to all the three events and received good feedback from members and supporters. Thank you all for attending Dr. Garikipati pravachanam and Indian Flag Hoisting with Dr. Garikipati Garu on behalf of 70th India’s Independence day on Monday, August 15th, 2016 and making this event a grand success. We got an overwhelming response; unfortunately we were not able to accommodate some people who came little late, we will look into this for future events.

First time we broadcasted Dr. Garikipati pravachanam live on TFAS Facebook page and more than 400 people watched Dr. Garikipati pravachanam. Events photos are published next day on TFAS face book page. We hope everyone enjoyed the program in person & via the TFAS NJ Facebook live stream.

Again Thank you all for attending TFAS Annual summer Picnic on Saturday, August 20th, 2016 and making this event a grand success as well. We hope you and your family enjoyed TFAS Annual Summer Picnic with the Games and food as much as we enjoyed organizing this for you all.

We would really appreciate your honest feedback regarding all these events so that we can improve the quality of future TFAS Events. Once gain special thanks to all our supporters, Food Sponsors, Food committee, game volunteers and all other volunteers who was part of these three events. It wouldn’t be possible without all your help.

TFAS Executive committee worked very hard to prepare two big events in a week span.

Finally, our Deepawali grand gala event is planned for October 29th at Piscataway High school, mark your calendar and stay tune for more information. Visit us at http://tfas.net/

Thanks to my Executive Committee actively working and supporting all these events.

Guru Alampalli
President TFAS
president@tfas.net



తెలుగు కళా సమితి వార్షిక వన భోజన కార్యక్రమం 2016 ( TFAS Annual Summer Picnic)

kucheri
Your Home for Local Events

This service is absolutely free!!!

Single site to Post & get information on local musical events in US, Canada & India.

- Organizers – Publish your events and get visibility. Registration & login required
- Music Lovers – Attend and enjoy the music. No login or registration required.
- Artists – Engage & Plan

**http://www.kucheri.com/**



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810

## మంచి మాట

(భర్తృహరి సుభాషితాలు)

**రత్నైః మహాబ్ధేః తుతుతుర్న దేవా నభేజిరే భీమ విషేణ భీతిం**

**సుధాం వినా నప్రయుర్విరామాః నన్నిచితర్థాత్ విరమంతిధీరాః**

రాక్షసులతో జరిగే ఎడతెగని యుద్ధాలతో నీరసపడ్డ దేవతలని పిలిచి మహాబ్ధి అయిన పాలసముద్రాన్ని మధించి అమృతాన్ని సాధించమని సలహా ఇస్తాడు దేవగురువు బృహస్పతి. పాలసముద్రమధనం అంతతేలికయిన వ్యవహారం కాదు కదా. వాటాలిచ్చేటప్పుడు చూసుకుందాం లెమ్మని రాక్షసులని కూడా ఈ బృహత్కార్యానికి ఒప్పించారు అమరులు. సురులూ అసురులూ కలిసి మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే మహా సర్పాన్ని కవ్వపు తాడుగా చేసుకుని పాల సముద్రాన్ని చిలకబోతారు. అయితే కుదురు లేనికారణంగా మందర పర్వతం బుడుంగున పాల సముద్రంలో మునిగిపోయింది. దేవతలు పోయి వేద వేద్యుడయిన శ్రీమన్నారాయణుని వేడుకోగా ఆయన కూర్మ (తాబేలు) రూపంలో మందర పర్వతం అడుగున కుదురుగా నిలబడి వుంటే, సురాసురులు మధనం కొనసాగించారు. ఆ చల్ల చిలకడం కొంత సేపు జరిగేక - రత్నాలు (కౌస్తుభం), గొప్ప గుర్రం (ఉచ్చైస్రవం), తెల్లటి ఏనుగు (ఐరావతం), శ్రీకరమయిన చంద్రుడు, ఈ సంపదలు చాలనట్లు శ్రీదేవి అయిన శ్రీమహాలక్ష్మి సముద్రమధనం కారణంగా పాల సముద్రంలోంచి పుట్టారు. **ఇవన్నీ చూసి అదితినందనులు, దైత్యులూ కూడా సంతృప్తి పడి అమృత సాధనాన్ని ఆపలేదు.** ఈ హడావుడిలో ఒరిపిడి తట్టుకోలేని వాసుకి కక్కిన విషం, సముద్రంలోని "బడబానలం"తో కలసి హాలాహలం తయారయి లోకాల్ని దహించడం మొదలు పెట్టింది. దానవులు తాము నమ్మిన సర్వేశ్వరుని ప్రార్ధిస్తే, శంకరుడు ఆ ఘోరవిషాన్ని 'నల్లనేరేడు' పండులా ముద్దచేసి గుటుక్కున మింగి తన కంఠంలో నిలిపి "నీల కంఠుడైనాడు. **దేవతలూ, రాక్షసులూ కూడా ఈ విషాగ్ని ధూమాలకీ, ధూమ-ధూమలకీ భయపడలేదు. అమృతాన్ని సాధించే వరకూ తమ ప్రయత్నం ఆపలేదు.** ఇక్కడ భర్తృహరి మనకి ఏం చెపుతున్నాడంటే: ధీరులయిన విషయ సాధకులు, ఏ కష్ట-నష్టాలు వచ్చినా, అనుషంగిక ప్రయోజనాలు సిద్ధించినా తాము అనుకున్నది సాధించేవరకూ పట్టువదలరు – తమ ప్రయత్నాన్ని విరమించరు అని. ఈ విషయాన్నే ఏనుగు లక్ష్మణ కవి ఇలా చెపు తాడు.

**తే. తనిసిరే వేల్పు లుదధి రత్నములచేత?**
**వెఱచిరే ఘోరకాకోల విషముచేత?**
**విడిచిరే యత్నమమృతంబు వడయు దనుక**
**నిశ్చితార్థము వదలరు నిపుణమతులు**

వేల్పులు (దేవతలు) ; దధి రత్నములకు (సముద్రములో దొరికిన రత్నములకు); తనిసిరే (ఆనందపడ్డారా?). ఘోరకాకోల (హలాహలమనే ఘోర); విషముచేత; వెఱచిరే (భయపడ్డారా?). మమృతంబు (అమృతము); వడయు (లభించే); దనుక (దాకా); విడిచిరే యత్నము (ప్రయత్నము విడచిపెట్టారా?); నిపుణమతులు (బుద్ధిమంతులు అయిన కార్యసాధకులు) నిశ్చితార్థము (అనుకున్నది సాధించే వరకూ); వదలరు (ప్రయత్నమూ విడిచిపెట్టరు).

ఇదే వాల్మీకి "సుందర కాండ"లో కూడా చెపుతాడు. హనుమకి లంకాన్వేషణ ప్రయత్నంలో బంగారు పర్వతమయిన "మైనాకుడు", దేవతల తల్లి "సురస", చాయగ్రాహి రాక్షసి "సింహిక", లంకాధిష్టానదేవత "లంక", జంబుమాలి, అక్షయకుమారుడు ... ఒక్కటేమిటి, అనేక అవాంతరాలు ఎదురుపడ్డాయి. అయితే హనుమ వాటిని సమర్దవంతం ఎదుర్కొని తను వచ్చిన పని "సీతా దర్శనాన్ని" పొందుతారు. అదే ధీరుల సాధక పద్ధతి.

ఇవాళ అమెరికాలోనూ, ఇండియాలోనూ వ్యక్తిత్వ వికాస నిపుణులూ, ప్రవచనకారులూ, ఇంకా అనేక motivatinal speakers చెప్పేది ఇదే. కొన్నివేలసంవత్సరాల క్రితం అరణ్యాలలో తపస్సు చేసుకునే ఋషులు శ్రుతి (వేద), స్మృతి (దర్శన), పురాణరూ పంలో, శ్లోకాల రూపంలో ఇంకా మనకి అందదేమోనని కథల రూపంలో ఇచ్చిన విజ్ఞానం ఇది. దీన్నే మనం నార్మన్ విన్సెంట్ పీలే, టోనీ రాబిన్స్, జిగ్ జిగ్లర్ లాంటి వాళ్ళ నుంచి విని ఆహా "తెల్లోడి తెలివి" అనుకుంటున్నాం. ఇది మన సంస్కృతి మనకీ ఇచ్చినదన్న సంగతి విస్మరిస్తున్నాం.

## నాకు నచ్చిన పద్యం

శ్రీమతి కాశీనాధుని రాధ, డోవర్, న్యూజెర్సీ

ఒక పుస్తకం తెరిచి ఒక మంచి పద్యమో, కథో, కవితో చదివి ఆనందపడేవాళ్ళు కొంతమందైతే, అది కలిగించిన స్పందన ఎలాంటిదో, ఎందుకో, ఇతరులతో పంచుకోవాలని తాపత్రయపడే వాళ్ళు మరి కొందరు. నేను మాత్రం ఖండితంగా రెండో కోవకి చెందిన మనిషిని. నాకు నచ్చిన పద్యాలు కోకొల్లలు. "అన్నెందుకు గాని అందాకటికి ఒకటి చెప్పు చాలు" అని మీరంటారని నాకు తెలుసు. అందుకే తిన్నగా అసలు విషయాని కొస్తాను.

ఇది ఆదికవి నన్నయగారి మహాభారతం లోనిది. నన్నయగారు ఆదికవి కాదేమోనని కొంతమంది అంటున్నారు కదా! అన్న కొశ్చన్ మార్కు తలలో మెరిసిన వాళ్ళకి నాజవాబు ... "అలవాటు చొప్పున అన్నాను. మహాకవిగా అగ్రాసనం పుచ్చుకోగల అర్హతని తానే సంపాదించుకున్న ఆయనకి మనం ఇవ్వాల్సిన, ఇవ్వగలిగిన బిరుదులు ఏవీ లేవు " అని. కనుక అదలా ఉంచి అసలు కథకొద్దాం. మనలో చాలమంది తమ జ్ఞాపకాల మడతలని విప్పిచూస్తే ఈ పద్యం పువ్వుగుర్తుతో సహా కనబడొచ్చు.

**ఉ. కాదన కిట్టి పాటి యపకారముఁ దక్షకుడేక విప్ర సం**
**బోధనఁ జేసి చేసె నృపపుంగవ నీవుననేక భూసురా**
**పాదితసర్పయాగమున భస్మము సేయుము తక్షకాది కా**
**కోదరసంహతిన్ హుతవహోగ్రసమగ్ర శిఖాచయంబులన్**

**(మహాభారతము, ఆదిపర్వము,ప్రథమాశ్వాసము,పద్యం 124**
**ద్వితీయాశ్వాసము, పద్యం 204)**

ఇందులో పొరపాటు ఏవీ లేదు. అవును ఒక పద్యమే, ఆదిపర్వం లోనే రెండుసార్లు వస్తుంది. దీన్ని గురించి తరువాతమాటాడుకుందాం.

ప్రసన్నకథాకలితార్థయుక్తితో నన్నయగారు చెప్పిన అసంఖ్యాకమైన కథల్లో ఒకటైన ఉదంకోపాఖ్యానంలోనిది ఈ పద్యం. ఉందంకుడనే ఒక శిష్యుడు విద్యాభ్యాసం పూర్తి చేసి, తన గురుపత్నికి, పౌష్యుడనే మహారాజు భార్య వద్ద నుంచి కుండలాలను తేవడానికి వెళతాడు. ఉదంకుడు కోరిన కుండలాలని చేత పెడుతూ "మాయావి అయిన తక్షకుడనే నాగుడు ఎప్పుడూ వీటిని దొంగిలించాలనే ప్రయత్నంలో ఉంటాడు జాగ్రత్త సుమీ!" అని చెప్పి పంపుతుంది పౌష్యుడి భార్య. అయినా ఈ వెర్రిబాగుల బ్రాహ్మణుడు వాటిని నది ఒడ్డున పెట్టి, ఆచమనం చేసుకోటానికి పోతాడు. కాచుకుని కూర్చున్న తక్షకుడు వాటిని దొంగిలించాడు. ఉదంకుడు వాడి వెంటపడి, పాతాళానికి వెళ్ళి, అష్టకష్టాలు పడి, వాటిని తిరిగి సంపాదించి, ఇంద్ర సఖుడైన పర్జన్యుని కృపవల్ల గురుపత్ని వ్రతం ముగిసే సమయానికి ఆ కుండలాల్ని అందజేస్తాడు.

గురువుగారి దగ్గర సెలవు తీసుకుని, కొంతకాలం తపస్సు చేసిన తరవాత కూడా, ఉదంకుడు, తక్షకుడు తనకు కలిగించిన కష్టాన్ని మర్చిపోక, వాడికి తగిన శాస్తి చెయ్యాలని సంకల్పించుకుని, జనమేజేయ మహారాజు దగ్గరకు వెళతాడు.

ముందుగా తనకు నిష్కారణంగా తక్షకుడు అపకారం చేశాడు అని విన్నవించుకున్నాడు. అటు తరువాత, లోకోన్నతుడు,పుణ్యాత్ముడు, ప్రజానురంజకుడు అయిన, నీ తండ్రి పరీక్షిత్తుడిని, తన విషాగ్నిచేత నాశనం చేసిన దుర్మార్గుడు ఈ తక్షకుడు. - అంటూ ఇది నా ఒక్కడి సమస్యేననుకుసేవు సుమీ! ఇది నీ సమస్యకూడాను – అన్నసగంతి వత్తి చెప్పి, నువ్వు వాడిని, వాడి వంశాన్ని సర్పయాగం చేసి నాశనం చెయ్యి - అని ప్రేరేపించిన సందర్భంలో అన్న మాటలివి. ఉదంకుడి మాటలు విన్న జనమేజేయుడు, తన మంత్రులని తండ్రి మరణవృత్తాంతం అడగడం, దానికి వాళ్ళు పరీక్షిత్తుడి కథ చెప్పడం జరుగుతుంది. ఈ కథ మనకు తెలిసిందేకదా. వేటలో అలిసిన పరీక్షిత్తుడు తన ప్రశ్నకు జవాబు చెప్పక, తపోదీక్షలో మౌనంగా ఉన్న శమీకుడనే ముని మెడలో చచ్చిన పాముని వేసి వెడతాడు. ఇది విని, ఆ ముని కొడుకైన శృంగి అన్న వాడు, ముందు వెనకలు చూసుకోకుండా "**ఈ అపకారం చేసిన రాజు ఏడు రోజుల్లో తక్షకుడనే సర్పం వల్ల మరణిస్తాడు**" అని శాపం ఇచ్చాడు. ఒంటి స్తంభం మేడలో నివాసం ఏర్పరచుకుని, శుకమహర్షిని పిలిపించుకుని, అతని కృపతో అనేక పురాణవిశేషాలను వింటూ, కాలాన్ని గడుపసాగాడు. గడువుతీరగానే తక్షకుడు దర్శనార్థం వచ్చిన బ్రాహ్మణులు రాజుకు

సమర్పించిన ఫలంలో కీటకరూపంలో దాగి వచ్చి పరీక్షిత్తుడిని కాటువేస్తాడు. ఈ పద్యాన్ని రెండు భాగాలు గాచేసి ముందు రెండో భాగాన్ని చూద్దాం.

**"నృపపుంగవ! నీవు ననేక భూసురా**

**పాదితసర్పయాగమున భస్మము సేయుము తక్షకాది కా**

**కోదరసంహతిస్ హుతవహోగ్ర సమగ్ర శిఖా చయంబులస్"** - అన్నది పద్యంలో రెండో భాగం. **నృపపుంగవ! నీవు, అనేక భూసు రాపాదిత సర్పయాగమున హుతవహోగ్ర సమగ్ర శిఖా చయం బులస్ తక్షకాది కాకోదరసంహతిస్ భస్మము సేయుము.** – అన్నది అన్వయం.

ఇందులో రాజుగారి సంబోధన "నృపపుంగవ". అంటే రాజుల్లో శ్రేష్టుడా! అని. కనుక నేను చెప్పబోయేది చెయ్యగల సమ ర్థత నీకుంది అన్న సూచన. ఎందుకంటే, రాజుగారు తలుచుకుంటే దెబ్బలకేం కొదువ అన్నట్టు, బోలెడంత మంది బ్రాహ్మణులని కూడగట్టుకుని, సర్పయాగాన్ని నీలాంటి వాడే చెయ్యగలడు. ఇక నాశనం చెయ్యవలసినది తక్షకుడినే కాదు, వాడి సంతతిని కూడా. అవి భయంకరమైన సర్పాలు. వాటిని అందుకుని బూడిద చెయ్య డానికి మామూలు మంటలు చాలవు. గొప్ప హోతలు హోమం చేస్తుండగా పైకిలేచే ఒక మంట కాదు, బాగా వ్యాపించి, భయంక రంగా పైకి లేచే జ్వాలా సమూహాలు కావాలి మరి. "**హుతవహోగ్ర సమగ్రశిఖా చయంబులస్**" అన్న సమాసం - ఉదంకుడు "ఇంత ఎత్తు, ఇంత వైశాల్యంతో వ్యాపించే అగ్నిజ్వాలలు" అని చేతులు చాపి చూపిస్తున్నాడా అన్నట్టు ధ్వనిస్తుంది. ఇదంతా బాగానే ఉంది. దీన్ని ఏ కవైనా రాస్తాడు.

మొదటి భాగం అయిన "**కాదనక ఇట్టి పాటి అపకారము తక్షకుడు ఏక విప్ర సంబోధన చేసి చేసె**" అన్నదాంట్లోనే ఉంది నన్న యగారి చాతుర్యమంతా. ఇది గట్టిగా ఒకటిన్నర పాదం కూడా లేదు. కాని వంద మాటలతో చెప్పవలసిన భావాన్ని, విష యాన్ని ఈ నాలుగు ముక్కల్లో ఇమిడ్చారు నన్నయ.

ఇక్కడ "**నీతండ్రిని చంపిన తక్షకుడు దుష్టుడు, దుర్మార్గు డు, అహంకారి - అన్నది నేను క్షణంలో నీకు నిరూపిస్తాను**" అనే న్యాయవాది వాదనలాగ ఉన్నాయి ఉదంకుడి మాటలు. పైగా అతడు ముక్కుమూసుకు తపస్సు చేసుకునే ముని. క్లుప్తంగాను, సూటిగాను మాట్లాడటమే అతని సహజలక్షణం. అందుకే సమ యోచితంగాను, పాత్రోచితంగాను, నన్నయ కొలిచినట్టు మాటలు వాడటం జరిగింది. తక్షకుడు చేసిన "**అపకారము**" "**ఇట్టి పాటి**" ది. అంటే చిన్నది అని కాదు అర్థం. " ప్రజానురంజకుడైన రాజుని హత మార్చడం" అన్న ఇల్లాంటి అపకారం ఘోరమైనది, ఇంతకు ముందెప్పుడూ విననిది.

"**ఏక విప్రసంబోధనస్**" - ఒక బ్రాహ్మణుడు తనని పిలవ గానే లేదా ఆదేశించగానే అని అర్థం. ఒక్క బ్రాహ్మడు ఒక మాట అనగానే, అంటే ఓ పదిమంది చేరి, విచారించి, తీర్మానం చేయ లేదు. పోనీ తానైనా ఆలోచించాడా అంటే అదీ లేదు. అలాంటిది ఏవీ లేకుండానే తనే నిర్ణయం చేసేశాడు. "**కాదనక**" - కాదు, కూడదు అనకుండా సిద్ధం అయ్యాడు ఈ ఘోరం చెయ్యడానికి.

ఇక పైన చెప్పిన రెండవ భాగం రెండున్నర పాదాలలో – "**మరి ఇటువంటి వాడిని శిక్షించకుండా వదిలేస్తావా? గట్టి శిక్షే వే యాలి ఎందుకంటే నువ్వు సమర్థుడివైన రాజువు కాబట్టి**" అంటూ ఎలాంటి శిక్షని వెయ్యాలో ఉపదేశిస్తాడు ఉదంకుడు.

ఇకపోతే ఈ పద్యం మంత్రులు జనమేజేయుడికి, పరీ క్షిత్తుడి కథ చెప్పడం అయ్యాక మరో సారి వస్తుంది. ఇక్కడ ఉదం కుడే ఈ మాటలు అన్నట్టు స్పష్టంగా చెప్పకుండా వదిలేసారు నన్నయ. అయితే నడుంబిగించి, పనికట్టుకుని వచ్చిన ఉదంకు డు, వచ్చిన పని కాకుండా ఎలా వెళతాడు? అందుకని కథ ముగి సే దాకా కూర్చుని, అతడే మళ్ళీ అని ఉంటాడు. ఇంత భారతం రాసిన నన్నయ మరో పద్యం రాయడానికి బద్ధకించి ఉండరు.

అదే పద్యాన్నిమరోసారి వాడుకోడానికి కారణం: "**ఇంత కంటే ఇంకేం చెబుతాము**" అన్నది ఆయన ఆలోచనే కాదు. లోక సహజమైనది కూడా. లోకంలో సాధారణంగా బాగా నొక్కి చెప్పిన విషయాన్ని గురించి మరింత చెప్పవలసింది లేనప్పుడు "**మరి ఇంతకంటే నేనింక ఏంచెప్పగలను**" అని వదిలేస్తారు. నన్నయ కూడా సరిగ్గా ఆ పనే చేశారు.

ఉదంకుడు జనమేజేయుడికి చెప్పవలసినది అంతా చెప్పేడు. ఇంతకన్నా మరేం చెప్పనయ్యా ! ఇంతకుముందు నేను చెప్పినదానికి మరోమాట చేర్చడానికి గాని, మార్చడానికి గాని ఏవుంది? అంటూ మళ్ళీ అవే మాటలని అంటాడు - అన్నట్టు వది

లేసారు నన్నయ.ఇంతటి కథాకథనసమర్థులు కాబట్టే "సారమతిన్ కవీంద్రులు ప్రసన్నకథాకలితార్థయుక్తి లోనారసి మేలునా " అని గుండె మీద చేయి వేసుకునిమరీ చెప్పుకోగలిగారు నన్నయ.

## పరహితమే పరమ ధర్మము

శ్రీ దీవి సుబ్బారావు

**పరహితము సేయు నెవ్వడు**
**పరమహితుండగును భూతపంచకమునకున్**
**పరహితమె పరమధర్మము**
**పరహితునకు నెదురులేదు పర్వేందుముఖీ!**

ఈ పద్యం పోతన భాగవతం అష్టమస్కంధం లోనిది. దేవతలు రాక్షసులు కలిసి అమృతాన్ని సాధించటం కోసం సముద్రాన్ని మధించటం మొదలు పెట్టారు. మధించగా మధించగా ముందుగా అమృతం బదులుగా హాలాహలం పుట్టింది. ఆ హాలాహల విషం వల్ల అన్నిలోకాలు భీతిచెంది అతలాకుతులం అవటం మొదలు పెట్టాయి. ఆ భయంకర పరిస్థితిని ఆపటం ఎలాగో అక్కడున్న వారికెవరికీ అంతుపట్టలేదు. తర్జన భర్జనలు పడ్డాక చివరికి దేవతలందరూ కూడబలుక్కొని శివుడి దగ్గరకు వెళ్లి ఆయన్ను శరణువేడారు. ఆయన కూడా ఆవిషాన్ని మింగి ఆపదనుండి జగత్తును రక్షించటానికి ఒప్పుకున్నాడు. ఆ సందర్భంలో శివుడు అంటాడు, '**ఎవడు పరులకు హితం కలుగజేస్తాడో వాడు పంచభూతాలకు హితుడవుతాడు**.' అని. ఇక్కడ పరులకు అంటే ఒక్క మనుష్యులకే అనికాదు, ప్రాణం ఉన్న సమస్తజీవులకు అని అర్థం. పంచభూతాలు ఏవి? నేల, నీరు, నిప్పు, గాలి, ఆకాశం. అనగా సర్వప్రకృతి. సర్వప్రాణులకు ఎవరు మేలు చేస్తారో వారికి ప్రకృతిలోని సర్వ శక్తులు మేలు చేస్తవి.

ఇక, ధర్మాల్లో ఏ ధర్మం గొప్పది అనే మీమాంస వచ్చినప్పుడు కొందరు అహింస గొప్ప ధర్మం అనవచ్చు. కొందరు అన్నదానం, మరికొందరు విద్యాదానం గొప్పదనవచ్చు. ఇవన్నీ కూడా ఇతరులకు మేలు చేయటానికే ఉద్దేశించబడినవి గదా! పరహితం అనే ధర్మంలో మిగతా అన్ని ధర్మాలూ అంతర్భూతమై వున్నవి. కాబట్టి పరహితమే అన్ని ధర్మాలలోకి పరధర్మం అని నిర్ధారణ చేసి చెబుతాడు శివుడు. ఇంకా ఏం చెబుతాడు? 'పరహితునకు నెదురులేదు' అంటాడు. ఇతరులకు మేలు చేయటమే పరమ ధర్మంగా ఎంచి జీవిస్తున్న వానికి శత్రువులు ఎవరు వుంటారు?" అందరూ అతడికి మిత్రులుగానే వుంటారు. అతడు అందరి శుభాన్ని కోరుతుంటే అందరూ అతడి శుభాన్నే కోరుతారు గదా!

చివరిలో భార్య పార్వతిని ఉద్దేశించి 'పర్వేందుముఖీ' అని సంబోధిస్తాడు. పర్వము అనే పదానికి వున్న నానార్థాలలో ఇక్కడ మనకు కావలసింది పౌర్ణమి అనే అర్థం. పార్వతీదేవి ముఖం పున్నమినాటి చందమామ ఎలా నిండుగా విప్పారి, వుంటుందో అలా ఉన్నదట.

శివుడు ఆ మాటలు చెప్పటం తోటే ఇదెక్కడి విడ్డూరం? భర్త విషం మింగుతానంటే భార్య ముఖం దుఃఖంతో చిన్న బుచ్చుకొని ముడుచుకు పోవాలి గాని, ఇలా సంతోషంతో వికసించటమేమిటి? అని ఆక్షేపించ వచ్చు ఎవరైనా. పార్వతి సర్వ జగత్తుకు అమ్మ. జగత్తు అంతా క్షోభిస్తుంటే తల్లి హృదయం వూరుకుంటుందా? శివుడు ఆ విషాన్ని మింగి లోకానికి క్షేమం కలుగజేస్తాను అంటే ఆమెకు సంతోషమే గదా! అందుకే శివుడు ఆ విషాన్ని భక్షిస్తాను అంటే సరే అన్నది. ఆ సందర్భంలో పోతనగారు అంటారు.

**మ్రింగెడివాడు విభుండని**
**మ్రింగెడిదియు గరళమనియు, మేలని ప్రజలకున్**
**మ్రింగుమనె సర్వమంగళ**
**మంగళ సూత్రంబు నెంత మది నమ్మినదో**

ఆది దంపతులైన పార్వతీపరమేశ్వరులు పరస్పరం అర్థం చేసుకుంటూ సహకరించుకొంటూ లోకక్షేమాన్ని ఎలా కాపాడుతున్నారో, అలాగే లౌకికులైన భార్యాభర్తలు కూడా పరస్పరం అర్థం చేసుకుంటూ,సహకరించుకొంటూ కుటుంబ క్షేమాన్ని, తద్వారా సమాజక్షేమాన్ని కాపాడవలెనని పెద్దల ఆకాంక్ష.

## అమ్మమ్మాస్ & బామ్మాస్ హోమ్ అలోన్

డా. ఉమ రామానుజం ఇయ్యుణ్ణి

"మామ్, వై డు వుయి లీవ్ బామ్మా హోమ్ అలోన్?" పదేళ్ళ నిఖిల్ ప్రశ్నకి బిత్తరపోయింది సునీత. "కెన్ వుయి టేక్ హర్ టు సాకర్ ప్రాక్టీస్." రెట్టించాడు నిఖిల్. ఏమోరా, నాకు తట్ట లేదు. ఆవిడకు గేమ్ తెలియదేమో అని... అసలు బామ్మని అడగాలని కూడా తోచలేదు. ఇప్పుడు టైమ్ లేదు ఈ సారి అడు గుదాంలే" నిజాయితీగా ఒప్పుకుంది సునీత.

ఇలాంటి సందర్భాలు అనేకం. ప్రస్తుత సమాజంలో స్వదే శం వదిలి, వలస వచ్చిన కొడుకు కోడళ్ళ దగ్గరకు కూతురు అల్లుళ్ళ దగ్గరకు తల్లిదండ్రులు రావడం పరిపాటి అయిపోయింది. ఇలా వచ్చే మన పెద్దవాళ్ళు పూర్తిగా అమెరికన్ సమాజంలో ఇమ డలేకపోవడం, లేదా వారు ఇమడరన్న భావం తో అసలు అవకా శమే లేకుండాపోతున్న సందర్భాలు, సంఘటనలు తరచూ సంభవిస్తున్నాయి.

ఇది విమర్శ కాదు. కేవలం ఒక గుర్తింపు. కొంత బాధ మాత్రమే. ప్రస్తుత కాలంలో ముఖ్యంగా గత పదిహేను సంవత్స రాల సమయంలో భారతదేశానికీ అందునా దక్షిణ ప్రాంతాల నుండి అమెరికాకి రాకపోకలు విరివిగా సాగుతున్నాయనే సంగతి అందరి కీ విదితమే. మారుమూల గ్రామాలనుండి కూడా ప్రయాణ సౌకర్యా లు అధికమై మన బామ్మలు, అమ్మమ్మలూ అమెరికా మనవల్నీ మనవరాళ్ళనీ చూసిపోదామనే కాకుండా ఒక్కో సందర్భంలో వలస రావడం కూడా జరుగుతునే ఉంది.

దక్షిణ ప్రాంతాలని ప్రత్యేకంగా చెప్పుకోవడం ఎందుకంటే సాధారణంగా ఉత్తర భారతం నుండి వచ్చిన వారిలో మనకన్నా కొంచెం చొరవ ఎక్కువేమో అనిపిస్తుంది. కొన్ని ఇండియన్ దుకా ణాల్లో, అస్సలు ఇంగ్లీషురాకపోయినా సరుకులు అమ్మగలిగే ధైర్యం ఉన్న పెద్దల్ని చూస్తుంటాము. వారిలో పదిమంది కలిసి కొన్ని వా రాంతాల్లో కలుసుకునే సమావేశాలు చూస్తూనే ఉంటాము. తెలు గు వారికి అవి లేవా అంటే, ఉన్నాయి,బహు కొద్దిగా ఉన్నాయ న్నది నిజం సుమా! పసిపిల్లలు ఉన్న ఇళ్ళల్లో కొంత కాలక్షేపం సులభంగా అయిపోతుంది. ముఖ్యంగా బామ్మలకీ అమ్మమ్మలకీ. అందునా వంట చేయడం ఇష్టమై ఓపికలు బాగా ఉన్న వారికి టైమ్ గడవడమే కాదు అప్పుడప్పుడు సరిపోదు కూడా! ఇంక తాత గార్లు అంటారా, టీవీలు, లాప్ టాప్ లు జిందాబాద్! లేదా ఆవిడని "ఇంట్లో తలుపు జాగ్రత్తగా వేసుకోమని" అలా వీధి చివర దాకా వాకింగ్ తో కొంత సమయం గడుస్తుంది. ఎటొచ్చీ ఈ సంబరం బయట వాతావరణం కాస్త వేడిగా ఉన్నప్పుడే సాధ్యం. గుడి ఉన్న ఊళ్ళల్లో కొంత నయం. ఎప్పుడైనా పిల్లలకి వీలు చిక్కితే గుడికి తీసుకెళ్ళిన రోజున పండగే! అదే ఏదైనా పండగ రోజున వెళ్ళాలను కుంటే తెల్లారకుండా లేచి ముందుగా ఇంట్లో పండుగ చేసేసుకుని గబగబా నైవేద్యం పెట్టేసి అర్జెంటుగా కొంచెం ప్రసాదం తినేసి పొలో మని గంటన్నర దూరాన ఉన్న గుడికి వెళ్ళడం. అదేగనుక ఉపవా సం ఉండే పర్వదినమయితే ఇంకా అవస్థ చెప్పక్కర్లేదు. ఇవన్నీ వాస్తవాలు. విమర్శలు ఆరోపణలు మాత్రం కావు. అయితే వీటికి పరిష్కారం ఏమిటా అని అందరూ ఆలోచించాల్సిన సమయం


**AAA CHECKER**



**Airport taxi & Limo Service**

☎ CALL (732) 486-5161; (732) 689-0161

WWW.AAACHECKER.COM
aaachecker@gmail.com

Pickup / drop-off to EWR, JFK and LaGuardia

(Telugu speaking drivers available - 10 % discount for TFAS members)

వచ్చిందని ఈ విన్నపం.

మనవలు పది, పదిహేనేళ్ళు మధ్య వారయితే కొంత నయం. ఏదో తెలుగు బడి అని, భరత నాట్యం క్లాసులని-వాళ్ళ వెంట వెళితే కొంత కాలక్షేపం. కాలేజీల్లోనూ, హైస్కూల్లోనూ ఉన్న మనవలు, మనవరాళ్ళు ఉంటే మధ్యతరం వారికి ఊపిరి పీల్చు కోవడానికి కూడా వ్యవధి ఉండదు అంటే అతిశయోక్తికాదు. అందు కని మనసు ఒప్పినా ఒప్పుకున్నాఅమ్మనాన్నలని ఇంటిపట్టునే ఉంచేసి బయట పనులు చేసుకుని రావడం కొడుకు కోడళ్ళకి తప్పనిసరి అయిపోతుంది మరి. అందరూ అందర్నీ అర్థం చేసు కున్నా కూడా అప్పుడప్పుడు మనస్తాపాలు తప్పవు మరి. ఎన్నో సార్లు "ఎందుకు ఉన్న ఊరు వదులుకుని, అమెరికా వచ్చామో అర్థం కావడం లేదమ్మా" అని వాపోయే పెద్దలు కలిసినప్పుడు సమాధానం ఏం చెప్పాలో తెలీదు. ఎవరి కుటుంబానికి పరిష్కారం వారే వెతుక్కోవాలి మరి.

అయితే "బామ్మా! సాకర్ ఆడతాను చూడటానికి వస్తా వా?" అని అడిగే నిఖిల్ తోబాటు, "అయి డోంట్ వాంట్ బామ్మా టు కమ్ ఇన్ చీర ... మై ఫ్రెండ్స్ కీప్ ఆస్కింగ్ టూ మెనీ క్వెచ్చన్స్ " అనే మనవలు ఉన్నారు. మరి అప్పుడు ఈ బామ్మగారు పాంట్ షర్ట్ వేసుకుంటారా? అలవాటులేని పంజాబీ డ్రెస్ ధరిస్తారా? "నేను మారనురా. ఇష్టం లేకపోతే రాను అని ఇంట్లోనే ఉండిపోతారా?" మరి అప్పుడు, బామ్మా ఈజ్ గోయింగ్ టు బి హోమ్ అలోన్!

దేశాల మధ్య దూరాలు తగ్గిపోయి ప్రపంచమంతా ఒక్క కుటుంబం లాగ అవుతోందన్న సంతోషంతో బాటు, చిన్న చిన్న సమస్యలు పెద్ద పెద్ద మనోవ్యధలుగా పరిణమించే పరిస్థితి వస్తుం దని, కొన్ని చోట్ల ఇప్పటికే వచ్చిందని గుర్తించకపోతే అది మన అవివేకం.

ముఖ్యంగా కారు డ్రైవింగ్ చేతకాని సందర్భాలలో రోజు జరిగే ప్రతిచిన్న పనికి కూడా ఇంకొకరి మీద ఆధారపడాలంటే మరి కష్టమే కదండీ! ఫ్రిజ్ లో ముందుగా చూసుకోకపోతే పచ్చిమిరప కాయలు అయిపోయినా, సాయంత్రం టీకి సరిపోతాయి కదా పాలు అనుకుంటే, గటుక్కున చిన్నమనవడు ఉన్న పాలు కాస్తా తాగేస్తే, ఇక ఆ పూట కోడలు ఆఫీస్ నుండి ఇంటికొచ్చేటప్పుడు, క్లాసు తర్వాత టెన్నిస్ ఆడే కొడుకుని స్కూల్ లో పిక్ అప్ చేసుకుని మధ్యలో బజారులో ఆగి పాలు, పళ్ళు, కూరలు కొనాలంటే జాలి వేసినా ఆవిడ వచ్చేదాక టీ లేదు ఉప్మా అంతకన్నా లేదు కదా! బాధగా అనిపించినా ఏమి చెయ్యలేని పరిస్థితి.

శారీరకంగా అలసిపోయినప్పుడే చిన్న చిన్న విషయాలు పెద్దసమస్యలుగా పరిణమిస్తాయి. అయితే ఏదేశంలో సుఖ దుఃఖా లు ఆ దేశానికే ఆ సమాజానికే ఉన్నాయి. దశాబ్దం దాటి అమెరికా లో ఉండిపోయిన వారికి సమయానికి రాని పని వారితో అవస్థ కన్నా వీలున్నప్పుడే మన గిన్నెలు మనం తోమేసుకుంటే సరి పోతుంది అనిపిస్తుంది. అదే కొత్తగా వలస వస్తే "మన ఖర్మ ఇలా కాలిందా. ఇప్పుడు నేనే యజమానురాలిని. నేనే పనిమనిషిని కూడా" అనుకుంటే సంవత్సరాలు కాదు కదా రోజులు కూడా గడవ వు. ఇలా చర్చించుకుంటూ పోతే ఎన్నో విషయాలు!

ఏదైనా సంగతి పరిధి దాటి సమస్యగా పరిణమించినప్పు డు తప్పకుండా గుర్తు చేసుకోవలసింది శ్రీ. మధురాంతకం రాజా రాం గారి ఆణిముత్యం లాంటి వాక్యం "జీవితానికి నిర్వచనం సర్దు బాటు" అని. నో, బామ్మలు, అమ్మమ్మలు "పై ఆర్ వుయి లెఫ్ట్ హోమ్ అలోన్" అనుకోకండి దయచేసి. వీలైనంతవరకు వలస వచ్చిన సమాజంలో ఇమడడానికి ప్రయత్నించండి. అలాగే అమ్మ లు-నాన్నలు ఎంత పని వత్తిడి ఉన్నా మన అమ్మలతో నాన్నల తో కొంచెం మాట్లాడి ... మాట్లాడించి వాళ్ళను సంతోషపెట్టండి. ఇలాంటి వ్యాసాలు ఎందుకు వ్రాస్తున్నారని తిట్టకండి.

జీవితచరమాంకంలో మన తల్లిదండ్రులకి కావలసినది ఒక్క మంచి మాట. ఇక్కడే దశాబ్దాలుగా ఉండిపోయిన పౌరులకి అసలు ఈ సమస్యే ఉత్పన్నం కాదు. ఎందుకో తెలుసా? ఇక్కడే పుట్టి పెరిగిన మన తరువాతి తరం వారిదగ్గర మనం వార్ధక్యం లో ఉండే ప్రశ్నే రాదు కనుక. ఎప్పుడో ఒక స్నేహితుల ఇంట చదివిన వాక్యం ఎంతో నిజం అనిపించింది. "Be nice to your children. They choose your nursing home". ( మీ పిల్లలతో ప్రేమగా వుండండి. ముసలితనంలో మీ నర్సింగ్ హోం ఎదో నిర్ణయించేది వాళ్ళే). ఒక్క నిముషం తీరిక చూసుకుని ఓపిక చేసుకుని ఆలోచిస్తారు కదూ! (ఆంధ్రభూమి సౌజన్యంతో)

# కనువిప్పు

శ్రీమతి శ్యామలాదేవి దశిక

చేతిలో పుస్తకం పట్టుకుని ఏదో ఆలోచిస్తున్న శిరీష, ఫోన్ మోతకు ఉలిక్కిపడింది. ఇలా వంటరిగా ఉన్నప్పుడు ఏ చిన్న శబ్దమైనా ఏదో తెలియని భయంతో ఉక్కిరిబిక్కిరి అవుతుంది శిరీష. తన ఇష్టం వచ్చినట్లు కొట్టుకుంటున్న గుండెను అదుపులోకి తెచ్చుకుని “హలో“ అంది శిరీష. వెంటనే అవతలివైపు నుంచి “శిరీషా ... బావున్నావా? నేను రాజ్యాన్ని మాట్లాడుతున్నాను ... నిన్ను నిద్ర లేపలేదు కదా ? ఎంతకీ ఫోన్ తియ్యక పోతే ఇంట్లో లే రేమో అనుకుంటున్నా” అంటూ గలగలా మాట్లాడుతోంది రాజ్యం.

“అట్బే శనివారం పూట పదింటికే ఏం పడుకోవడం, మా వారు కాన్ఫరెన్స్ వుందని వేరే ఊరికి ... పిల్లలు పార్టీలంటూ బైటికి వెళ్లారు. ఎలా వున్నావు? ఎక్కడినించి మాట్లాడుతున్నావు?” అంటూ లేని ఉత్సాహం తెచ్చుకుంటూ రాజ్యాన్నిఫోన్-లో పలకరించింది శిరీష . “ పద్మజ దగ్గర నుంచి మాట్లాడుతున్నాను ... చూసావా శిరీషా! ఏనాడు మన ఊరి పొలిమేరలు కూడా దాటని నేను ఏకంగా సముద్రాలే దాటాను. నా అమెరికా ప్రయాణం ఖాయం అనుకోగానే అమ్మనడిగి నీ ఫోన్ నెంబరు తీసుకున్నా. ఇక్కడికి రాగానే మా అమ్మాయికి చెప్పేసాను మా శిరీషను చూడాలని. నీకు ఎప్పుడు వీలో కనుక్కోమంటోంది పద్మజ ... దానికే ఇస్తాను ఫోను. ఆ వివరాలు అవీ పద్మజకే చెప్పు.” అంటూ శిరీష సమాధానం కోసం ఆగకుండా ఫోను కూతురికి ఇచ్చింది రాజ్యం.

శిరీష “హలో“ అనగానే పద్మజ “నమస్కారం ఆంటీ ... బావున్నారా ? మిమ్మల్ని చూడాలని అమ్మతో పాటు నేను కూడా ఎదురు చూస్తున్నాను ఆంటీ “ అంది. శిరీష “ నాకూ నిన్ను చూడాలని ఉంది . అమ్మను తీసుకుని మీరిద్దరూ మా ఇంటికి తప్పకుండా రావాలి సరేనా?” అంది .



"ఆంటీ … అమ్మ మీ గురించి భలేగా చెప్తుంది …" అంది పద్మజ. ఆ అమ్మాయి మాటలకు నవ్వుకుంటూ " ఏం చెప్పింది మీ అమ్మ నీకు ?" అంటూ అడిగింది శిరీష.

వెంటనే పద్మజ " మీరు చాలా అందంగా ఉంటారట. మీరు చాలా తెలివి గలవారుట. ఆ రోజుల్లో ఎం.ఎ. చేసింది మీరొక్కరేనట! పెళ్ళి చూపుల్లో అంకుల్ మిమ్మల్ని చూసీ చూడగానే ప్రేమించేసారుట కదా ? మీరు అమెరికా వెళ్ళినప్పుడు ఊర్లో అందరూ వింతగా చెప్పుకున్నారని కూడా చెప్పింది! మా శిరీష పేరుతో సహా అన్నింట్లో ప్రత్యేకం అంటుంది అమ్మ" అంటూ పక పకా నవ్వింది !

శిరీష వెంటనే మొహమాటంగా … "అయ్యో అదేమీ లేదు పద్మజా, నా మీద ప్రేమతో అమ్మ అలా అంటుంది కాని నేనూ అందరిలాంటి దాన్నేనమ్మా " అంది.

"లేదు ఆంటీ, అమ్మ ఎప్పుడూ అబద్ధం చెప్పదు. అమ్మ ఇంతగా ఎడ్మైర్ చేసే మిమ్మల్నిఎప్పుడు చూస్తానా అని ఉంది. మీలాంటి గొప్ప ఫ్రెండు తనకే ఉందని అమ్మకు గర్వం ఆంటీ " రాజ్యం కబుర్లతోను, పద్మజ మాటలతో శిరీషకు తన ఒంటరితనం, భయం తగ్గి మనసు కాస్త కుదుటపడినట్టనిపించింది. బెడ్ మీద ఎత్తుగా అమర్చివున్న దిండుమీద తల ఆన్చి "మా అమ్మకు గర్వం" అన్న పద్మజ మాటలు గుర్తు చేసుకుని శిరీష నవ్వుకుంది. పాపం పిచ్చిపిల్ల, నేనేదో చాలా గొప్ప వ్యక్తిననుకొని ఏవేవో ఊహించుకుంటోంది . తనను ఎప్పుడూ చూడకపోయినా ఫోనులో ఎంత చక్కగా మాట్లాడింది !

ఆ సంతోషం … మెచ్యూరిటీ మాటల్లోనే తెలిసిపోతోంది . తన సంధ్య కూడా ఇలా పెరిగితే ఎంత బావుండును. రాజ్యం పిల్లల్ని ఎంత చక్కగా పెంచింది. సెకండుఫారం కూడా చదవని రాజ్యం. ఇంటరుకూడా పూర్తి చెయ్యని వ్యక్తిని పెళ్ళాడిన రాజ్యం, ఓ మారుమూల పల్లెటూరిలో ఉండే రాజ్యం జీవితం ఇంత నిండుగా, ఆనందంగా ఉంటుందని తను ఎప్పుడైనా ఊహించిందా? అసలు రాజ్యం గురించి ఈ మధ్యనేగా తనకు తెలిసింది .

***

శిరీషకు రాజ్యం చిన్నప్పటినుంచి తెలుసు. శిరీష ఇంటికి రెండు ఇళ్ళ అవతలే రాజ్యం వాళ్ళ ఇల్లు. శిరీష హైస్కూల్ చదువు అయి పైచదువుకు విజయవాడ వెళ్లేంతవరకు రోజు రాజ్యాన్ని చూస్తూనే వుండేది. శిరీష కంటే రాజ్యం ఒక్క ఏడాదే పెద్దది. హార్ట్-ఎటాక్ వచ్చి రాజ్యం తల్లి హఠాత్తుగా పోవడంతో చదువుతున్న సెకండు ఫారం అర్ధాంతరంగా ఆపేసి తండ్రిని, తమ్ముళ్ళను చూసుకుంటూ ఇంట్లో ఆరిందైపోయింది. శిరీష విజయవాడ వెళ్ళిన సంవత్సరంలోనే రాజ్యానికి ఆఊళ్ళోనే ఉన్న వెంకట్రావ్ తో పెళ్ళి అయిపోయింది. శిరీష డిగ్రీ అయిన తర్వాత తండ్రిని ఒప్పించి హైదరాబాద్ వెళ్ళి ఏం.ఎ. లో చేరింది. అది పూర్తి అవుతుండగానే చదువు, ఆస్తి వున్న శ్రీకాంత్ తో శిరీష పెళ్ళి సెటిల్ అయింది .


**With Best Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

**502 (formerly 475) Jersey Avenue, New Brunswick, NJ 08901**
**Tel: (732) 937 5400 Fax: (732) 937 6969** www.cosmicstone.com

*Wholesale distributors of:*

**Slabs & Tiles:**
Granite, Marble, Onyx
Glass & Jade
Limestone, Travertine & Quartzite
Silestone

**Tiles:**
Polished Porcelain & Glazed Porcelain
Ceramic & Concrete
Limestone & Travertine
Engineered Stone

*New Jersey's Sole Distributor for:*
SILESTONE

*Also available are beautiful mosaics, chair rails, bullnose and medallions!*

పెళ్ళయిన సంవత్సరమే శిరీష, శ్రీకాంత్ అమెరికా వచ్చే సారు. నాలుగేళ్ల తర్వాత మెదటిసారి ఇండియా వెళ్ళే నాటికి శిరీష తండ్రి ఆడూళ్ళో వున్న భూములన్నీ అమ్మేసి విజయవాడకు మకాం మార్చడంతో శిరీషకు ఆ ఊరు వెళ్ళాల్సిన అవసరం లేకపో యింది. అలా శిరీషకు రాజ్యంతో ఉన్న పరిచయం, అనుబంధం ఆమె జ్ఞాపకాల పొరలో అట్టడుగుకు వెళ్ళిపోయాయి.

రాజ్యానికి శిరీష అంటే మొదటినుంచీ వల్లమాలిన ప్రేమ. శిరీష ఏం కట్టుకున్నా, ఎలా అలంకరించుకున్నా శిరీషకు మంచి మార్కులొచ్చినా, పై చదువుల కెళ్ళినా, పెళ్ళి చేసుకున్నా, చివర కు అమెరికా వెళ్ళినప్పుడు కూడా రాజ్యం అవన్నీ తనకే జరిగినం తగా సంతోష పడిపోయేది. అందంగా కట్టిన పూలచెండ్లు శిరీష బారెడు జడలో పెట్టి ఆమె బుగ్గలు పుణికి పుచ్చుకునేది. పనుల న్నీ అయ్యాక రాత్రి పూట కూర్చుని కర్చీఫుల మీద ఎంబ్రాయి డరీలు, పూసలబ్యాగులు, లేసులు అల్లి పుట్టినరోజులకు, పండుగ లకు శిరీషకు ఇచ్చి మురిసిపోతుండేది.

తండ్రి గారాబంలో అల్లారుముద్దుగా పెరుగుతున్న శిరీష కు, తను ఆడింది ఆటగా పాడింది పాటగా జరుగుతున్న శిరీషకు, తన అందం-తెలివితేటలతో ఎప్పుడూ అందర్నీ తన చుట్టూ తిప్పు కునే శిరీషకు, రాజ్యం ప్రేమగాని, దాని వెనుక ఉన్న ఆమె హృద యం కానీ కనిపించేదికాదు. బక్కగా, నల్లగా ఎప్పుడూ సాదా సీదా బట్టల్లో అతి సాధారణంగా వుండే రాజ్యాన్ని, శిరీష ఎప్పుడూ పట్టించుకునేది కాదు. రాజ్యం చదువుకోకుండా అక్కడి అబ్బాయి నే పెళ్ళి చేసుకుని ఆడూళ్ళోనే ఉండిపోవడంతో శిరీషకు ఇంక రాజ్యాన్ని చూడాల్సిన అవసరం కానీ ఆమె గురించి ఆలోచించా ల్సిన అవసరం కానీ కనపడలేదు . రాజ్యం అంటే ప్రత్యేకించి కోపం, ద్వేషం లేకపోయినా ఆమె అంటే ఒక చిన్న చూపు, తేలిక భావన శిరీష మనసులో చోటు చేసుకున్నాయి. ఇంట్లో పూజలు ... వ్రతాలు ... పేరంటాలు జరిగినప్పుడు వచ్చిన వాళ్లకు పసుపు-కుంకుమ ఇవ్వమని తల్లి శిరీషకు పురమాయించేది. నల్లగా, బిరు సుగా ఉండే రాజ్యం కాళ్ళకు పసుపు రాయాలంటే శిరీషకు ఇష్టం ఉండేది కాదు. రాజ్యం అనగానే శిరీషకు గుర్తుండిపోయిన సంఘటన ఇదే.తను అడగకపోయినా తల్లి చెప్పే ఆ ఊరి సంగతు లు, రాజ్యం కబుర్లు శిరీషకు ఎప్పుడూ విసుగ్గా అనిపించేవి .

చీకు, చింతా లేని బాల్యం ... కాలేజీలు ... సినిమాలు ... స్నేహితులు ... శ్రీకాంత్ తో పెళ్ళి ... అమెరికా కాపురం ... కొత్త ఫ్రెండ్స్ ... పార్టీలు ... పిక్నిక్ల్ లు ఓహ్ జీవితం అంటే ఇదే అనుకుంది శిరీష. కానీ, క్రమేణా శిరీషకు తెలియకుండానే ఆమె ఆనందం హరించుకు పోవడం మొదలైంది. శ్రీకాంత్ కి, తన మీద ప్రేమ నెమ్మదిగా తరిగిపోతున్నదని గ్రహించింది శిరీష.

ఎప్పుడూ హాస్పిటల్, పేషెంట్లు అంటూ భర్త ఎందుకు తనకు దూరమై పోతున్నాడో శిరీషకు తెలిసేది కాదు . పిల్లలు తన మాటను లెక్క చెయ్యకుండా ఎప్పుడూ బయటికి పారిపోతూ వాళ్ళ ఆనందాన్ని, ఆలోచనల్ని, చివరికి వాళ్ళ సమస్యల్ని కూడా బైటవాళ్ళతోనే ఎందుకు పంచుకుంటారో శిరీషకు అర్ధం అయ్యేది కాదు. అసలు అన్నీ ఉన్న తనను తన వాళ్ళు ఎందుకు గుర్తించ రో శిరీషకు అంతుబట్టని విషయం .

వృత్తి పరంగా బిజీగా వుండే భర్తను, పెరిగే పిల్లల్ని ఎలా చూసుకోవాలో, వారికి కావాలిసినదేమిటో, వాళ్ళ దగ్గరనుంచి తను పొందవలసినదేమిటో తెలుసుకోలేక పోయింది శిరీష. తన జీవితాన్ని, కుటుంబ జీవితాన్ని ఎలా బాలెన్స్ చేసుకోవాలో తెలి యక తికమక పడింది. ఆ తికమక లో శిరీషకు తెలియకుండానే తనలో దాగి వున్న అహంభావము నిర్లక్ష్యం సోమరితనం బయట కు తన్నుకువచ్చేవి.. దాంతో ఇంట్లో ఎప్పుడూ గొడవలు పోట్లాట లు ... కోపతాపాలు.  మౌనం.

కిందటి ఏడాది శిరీష ఇండియా వెళ్ళినప్పుడు అనుకో కుండా ఎన్నో ఏళ్ల తర్వాత రాజ్యాన్ని చూడటం జరిగింది. శిరీష తల్లికి, ఊర్లో ఉన్న అమ్మవారికి ప్రతి ఏటా పూజ చేయించటం అలవాటు. ప్రయాణానికి అన్నీ సిద్ధం చేసుకుంటున్న హడావిడిలో శిరీష తల్లి కాలు జారిపడింది. చివరి నిముషంలో అనుకున్న ప్రయాణం ఆగిపోయిందని తల్లి బాధపడుతుంటే ఆ టైములో అక్కడే వున్న శిరీష " నేను వెళ్ళి చేయిస్తాలే " అంది. ఆ మాటకే శిరీష తల్లి ఎంతో ఆనందపడి పోయింది. "అమ్మవారి చీర దగ్గర నుంచి అన్నీ శాస్త్రి గారికి చేరాయి. ప్రతి ఏటా చేసే ఆయనకు అన్నీ తెలుసు. అంతగా ఏమన్నా కావాలంటే రాజ్యం చూసుకుం టుంది. నీకేమి ఇబ్బంది వుండదు. నువ్వు కారులో వెళ్ళి కారులో రావడమే" అంటూ శిరీషను పంపించింది తల్లి .




**Bayshore Ophthalmology, LLC**



**SUREKHA COLLUR, MD FRCS**
*Board certified Ophthalmologist*
**Fellowship trained in Glaucoma**
NJ Top Docs
New Jersey's Total Healthcare Resource



**MEGGAN C. HEINZ , OD**
*Doctor of Optometry*
**Lic#27OA00597902**
**OM#27OM00040802**

**CATARACT • GLAUCOMA • EYELIDS • PRK • MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**

**Visit Our Onsite Optical Shop**
**Evening Hours and Saturdays**
*YOU CAN MAKE APPINTMENTS VIA OUR WEBSITE*
www.bayshoreophthalmology.com

We Offer CareCredit Low Monthly Payment Plans

*719 North Beers Street • Holmdel*
**732 264 6464**

Like us on Facebook

రాజ్యం పెట్టిన కమ్మని భోజనం తిని దొడ్లో ఆరుబయటకు వచ్చిన శిరీష, ఆకాశంలో మిలమిలా మెరుస్తున్న నక్షత్రాలను చూసి, చిన్నప్పుడు వాటిని లెక్కపెట్టటం గుర్తొచ్చి తనలో తాను నవ్వుకుంది. రాజ్యం అంతకు ముందే అక్కడ నవారు మంచాలు వాలుస్తూ "ఈ రోజు రాత్రి నీతో తనివితీరా మాట్లాడుకోవాలి. నీ కబుర్లు విని ఎన్నాళ్ళో అయింది" అంది. మెత్తటి పరుపుల మీద పరచిన దుప్పట్లు చిరుగాలికి అల్లల్లాడుతున్నాయి. ఈ మట్టి ... ఈ గాలి ... ఈ భోజనం శిరీషకు తనలో ఏదో కొత్త ప్రాణం పోసినట్లు అనిపించింది. మంచం మీద కూర్చుని తను ఎప్పుడో మర్చిపోయిన ఈ అందాల్ని గుర్తుచేసుకుంటూ ... ఆస్వాదిస్తున్న శిరీష, వెంకట్రావు రావడం గమనించలేదు .

"మీరు మాఇంటికి వచ్చారని మా రాజ్యం మహా సంబర పడి పోతోందండి. మా పిల్లలకు ఎప్పుడు మీ గురించి చెబుతూ, వాళ్ళు మీ అంత గొప్పవాళ్ళు కావాలంటుందండీ" అంటూ నవ్వుతూ కొంచెం దూరంలో ఉన్న మంచం మీద కూర్చున్నాడు వెంకట్రావు. "ఆ రోజుల్లో ఇక్కడ మంచి అవకాశాలు లేక మీరందరూ అమెరికా వెళ్లినట్టు, అప్పట్లో మా నాన్న హటాత్తుగా పోవడంతో తప్పని పరిస్థితుల్లో చదువు ఆపేసుకుని నా వాళ్ళను చూసుకోడానికి ఇక్కడే వుండి పోవాల్సి వచ్చింది. అప్పుడు నా చదువు ఆగిపోయిందని భగవంతుడ్ని తిట్టాను. కానీ ఆ తర్వాత రాజ్యాన్ని భార్యగా ఇచ్చి భగవంతుడు నన్ను ఆశీర్వదించాడు శిరీష గారు ... రాజ్యం నా పక్కన ఉండబట్టే ముగ్గురు చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళు చేసి నా బాధ్యతల్ని నెరవేర్చగలిగాను ..." అంటూ నెమ్మదిగా చెప్పుకు పోతున్న వెంకట్రావ్ వంక ఆశ్చర్యంగా చూసింది శిరీష. చదువుకోని వెంకట్రావ్ ... మట్టిపిసుక్కునే వెంకట్రావ్ ... పల్లెటూరి గబ్బిలాయి వెంకట్రావ్ ఇంత బాగా మాట్లాడగలడని, భార్యని ఎంతో గౌరవంగా, ప్రేమగా చూడగలిగిన సంస్కారవంతుడని ఆ రోజే తెలుసుకుని ఆశ్చర్య పోయింది. రాజ్యం కూడా వెంకట్రావుకి ఏ మాత్రం తీసిపోలేదు. "ఆ దేముడు నాకు అందం ఇవ్వలేదు, చదువుకునే అవకాశం ఇవ్వలేదు. కానీ బంగారం లాంటి భర్తనిచ్చాడే శిరీషా! ఆయన "మనిద్దరం పెళ్ళి చేసుకుందాం "అన్నప్పుడు ముందు చాలా భయపడ్డాను. కానీ ఆయన అన్నట్లు మా ఇద్దరిదీ ఒకటే పరిస్థితి. ఆడ దిక్కులేని ఇల్లు మాదైతే, మగదక్షత అవసరం ఉన్న ఇల్లు వాళ్ళది. "మన రెండు కుటుంబాలు నిలబడాలంటే ఇదే మార్గం" అన్నారు.

ఆలోచిస్తే నిజమే అనిపించింది. పెళ్ళిచేసుకుని నా పాటికి నేను దూరంగా వెళ్ళి పోతే నా స్వార్థం చూసుకున్న దాన్ని అవుతాను కాని ఆడదాన్ని ఎలా అవుతాను? అందుకే "సరే" అన్నాను. ఆయన సహకారం ఉండబట్టే తమ్ముళ్ళు పెద్దవాళ్ళై, ఆ ఇంటికి కోడలు వచ్చేంతవరకు వాళ్ళను కనిపెట్టుకోగలిగాను." అంది రాజ్యం .

పౌరోహిత్యం చేసుకుంటూ ఊళ్ళు తిరిగే రాజ్యం తండ్రి "గంతకు తగ్గ బొంత" అన్నట్టు రాజ్యాన్ని వెంకట్రావుకి కట్టపెట్టి చేతులు దులిపేసుకున్నాడని ఇన్నాళ్లుగా అనుకుంటున్న శిరీష మళ్ళీ ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసింది! గోరు వెచ్చని మీగడ పాలు గ్లాసులో పోసి శిరీష చేతికిస్తూ ... ఆ రోజుల్లో అమ్మ సహాయమే లేకపోతే మేము ఏమైపోయేవారమో? అంది. "మీ పిల్లల్ని నేను కనిపెట్టుకుని ఉంటాను మీరు నిశ్చింతగా ఊరు వెళ్ళండి" అంటూ మా నాన్నకు ధైర్యం చెప్పేవారు అమ్మ. నాకు ఏది తెలియకపోయినా ... అనుమానంవచ్చినా ... భయంవేసినా ... ఆనందంవచ్చినా ...  దుఖంవచ్చినా అన్నింటికీ అమ్మ దగ్గరకు పరిగెత్తుకు వచ్చేదాన్ని! ఇప్పటికీ అమ్మ ఆశీర్వాదం తీసుకోకుండా ఏ పని చెయ్యను. అమ్మ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేను" అంటూ కళ్ళు వత్తుకుంది రాజ్యం.

శిరీషకు అప్పుడు అర్థమైంది రాజ్యం రోజూ తమ ఇంట్లో ఎందుకు కనిపించేదో. అమ్మ ఎప్పుడూ రాజ్యానికి ఏదో చేసి చూపించడం ... ఇద్దరూ గుమ్మాల దగ్గరా .... దొడ్లో చెట్ల కిందా ఏవో మాట్లాడుకోవటం ... శిరీష కళ్ళముందు కదలాడాయి. ఆ రోజు పిల్లల గురించి కూడా రాజ్యం ఎంతో ఆనందంగా, గర్వంగా చెప్పుకుంది. శిరీష పక్కన కూర్చుని ఆల్బం చూపిస్తూ "ఇదిగో ఇది మా పెద్దమ్మాయి పద్మజ. నీలాగే చదువుల సరస్వతి. పుస్తకాలు తప్ప దానికి వేరే ప్రపంచం లేదు. స్కాలర్-షిప్పులు తెచ్చుకుని దాని చదువు అది చదువుకుంది. మాకు శ్రమ లేకుండా దాని పెళ్ళి కొడుకుని కూడా అదే వెతుక్కుంది. వాళ్ళది వైష్ణవ కుటుంబం. వాళ్ళ ఆచార - సంప్రదాయాలు వేరని, ఈ పల్లెటూళ్ళో అందరూ ఏమనుకుంటారో అని మావారు ముందు సందేహిం




**Asalatha "Asha" Vikuntam**
Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

చారు. నేనే నచ్చచెప్పాను. ఈ రోజుల్లో ఇవన్నీ పెట్టుకుంటే ఎలాగే శిరీషా! ఇద్దరూ చదువుకున్నారు, ఒకరినొకరు ఇష్టపడ్డారు. అంతకంటే ఏంకావాలి నువ్వే చెప్పు? ఇద్దరూ రేపో మాపో మీ దేశం వెళ్ళే ప్రయత్నంలో వున్నారు. ఏమౌతుందో చూడాలి" అంది.

ఇక రెండోది వనజ, చిచింద్రీ ... వాళ్ళ నాన్న కూతురు! ఎప్పుడూ బట్టలు, డిజైన్లు, ఫ్యాషన్లు అంటుంది. హైదరాబాదు లో వాళ్ళ అత్తయ్య దగ్గర ఉండి వాటికి సంబంధించినదే, ఆ పేరు కూడా నా నోటికి సరిగ్గా రాదు ఆ చదువు చదువుతోంది. ఇది చదువు కాదు, వద్దంటాను నేను. "దానికి దేనిమీద ఇంటరెస్టు ఉంటే అదే చదువుతుంది" అంటారు వాళ్ళ నాన్న. ఇక నా కొడుకు వాసు. డాక్టరు చదువు చదువుతానంటాడు . మా శిరీష మొగుడి లాగా పెద్ద డాక్టరై పేరు తెచ్చుకోవాలని చెప్తుంటాను వాడికి అంటూ ఫక్కున నవ్వింది రాజ్యం.

మొత్తం మీద రాజ్యమే ఎక్కువ మాట్లాడింది. ఎన్నో కబుర్లు చెప్పింది. తన దగ్గిర ఏమున్నాయి చెప్పడానికి. అందులో నూ రాజ్యం దృష్టిలో తను ఓ ఆదర్శ మహిళ. ఆ ఇంట్లో గడిపిన ఇరవైనాలుగు గంటల్లో శిరీషకు కనువిప్పుతో పాటు అసలు రాజ్యం అంటే ఎవరో అప్పుడే తెలిసింది. చిరునవ్వుతో సౌమ్యంగా మాట్లాడుతూ, ఇంట్లో అందరి అవసరాలు చూస్తూ, పనివాళ్ళకు పనులు పురమాయిస్తూ వచ్చేపోయే వారిని పలకరించి తగిన సమాధానాలు ఇస్తున్న రాజ్యం సమర్ధత చూసి ఆశ్చర్య పోయింది శిరీష.

ఆమెలో తొణికిసలాడుతున్న ఉత్సాహం, ఆమె మాటల లోని నైపుణ్యం, అందరి పట్ల ఆమె ప్రవర్తించే తీరు చూసి శిరీష అబ్బురపడింది. తల్లి కళ్ళ నీళ్ళు తుడవటానికి అన్నట్లు, మొక్కు బడిగా ఇలా వెళ్ళి అలా వచ్చేయడమే అనుకుని చేసిన ఆ చిన్ని ప్రయాణంలోనే శిరీష మనసు నిద్ర లేచింది. ఈ రాజ్యం దగ్గరనుంచి తనలాంటి వాళ్ళు తెలుసుకునేది ఏమీ లేదనుకున్న శిరీష, తను నేర్చుకోవలసినదంతా ఈ రాజ్యం దగ్గరే ఉందని ఆ ప్రయాణంలోనే తెలుసుకుంది.

కుటుంబ వ్యవస్థకు ఆడదే మూలాధారం అని, దానిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తనమీదే ఉందని శిరీష ఆ రోజే గుర్తించింది. మనిషి ఎదగడం అంటే ఎదుటివాళ్ళు అన్నీ అమర్చి పెడుతుంటే ఆడంబరంగా పుట్టిన రోజులు జరుపుకోవడం కాదని, తన చుట్టూ ఉన్నవారితో కలిసి బతుకుతూ ఎదుటివారిని గౌరవి స్తూ వారి దగ్గరనుంచి నేర్చుకుంటూ పెరగటమే నిజమైన ఎదుగు దల అని శిరీష ఆ ప్రయాణంలోనే తెలుసుకుంది. అమెరికాలో పుట్టి, భిన్న సమాజంలో పెరుగుతున్న తన పిల్లల్ని పెంచడానికి తల్లిగా తనకు ఎంతో సహనం ... ఓర్పు ... అప్రమత్తత ... ఉండాలని ప్రేమ ఒక్కటే చాలదని, వాళ్ళ ఇష్టాలను అభిరుచులను గుర్తిస్తూ జాగ్రత్తగా పిల్లల్ని ముందుకు నడిపించాలని రాజ్యం ఇంట్లో నే తెలుసుకుంది శిరీష. భర్త హోదా, సంపాదన అనుభవించడం తన హక్కు అని అనుకునే శిరీషకు, అలసిపోయి ఇంటికి వచ్చే శ్రీకాంత్ ని ఎలా చూసుకోవాలో, భార్యగా అతనితో కలిసి ఎలా నడ వాలో ఈ పల్లెటూరి రాజ్యాన్ని చూసాక తెలిసింది శిరీషకు. ఇన్నేళ్ళుగా తను ఎక్కడెక్కడ తప్పటడుగులు వేస్తూ వచ్చిందో, రాజ్యంతో గడిపిన ఆ కొద్ది సమయంలో శిరీషకు తెలిసొచ్చింది. తన తల్లి ఎప్పుడూ ఎందుకు రాజ్యం గురించి మాట్లాడుతుందో శిరీ షకు ఆ రోజే అర్ధం అయింది.

"ఇప్పుడు నేర్చుకుంటే ముందు ముందు నీకే ఉపయో గం " అంటూ తనకు పని-పాటలు, మంచి-చెడు నేర్పాలని తల్లి ఆ రోజుల్లో ఎందుకు అంత తాపత్రయపడేదో ఇప్పుడు రాజ్యాన్ని చూసాక తెలిసింది శిరీషకు. శిరీష తిరిగి అమెరికా వచ్చాక కూడా ఆ ప్రయాణం గురించి ... ఆ దంపతుల గురించి ఆలోచిస్తూనే వుంది. రాజ్యం-వెంకట్రావ్ ల నిండైన జీవితం చూసాక "నిజమైన రైతు బంజరు భూమిలో నైనా బంగారాన్ని పండించుకోగలడు" అనే తండ్రి మాటల్లోని అర్ధం ఏమిటో తెలిసొచ్చింది. ఇప్పుడు శిరీష నెమ్మదిగా తనని తాను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తూ, తన కుటుంబాన్ని సరిదిద్దాలని తపన పడుతోంది.

***

హాలు మధ్యలో మెత్తని కుర్చీ వేసి అందులో రాజ్యాన్ని కూర్చో పెట్టి, ఒక చేత్తో రాజ్యం పాదం పట్టుకుని రెండో చేత్తో శ్రద్ధగా పసుపు రాస్తున్న శిరీష వంక రాజ్యం ఎప్పటిలాగే నవ్వుతూ ప్రేమగా చూసింది. (సుజనరంజని ప్రచురణ 2012)

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

CELEBRATING OUR 100TH ANNIVERSARY

W | WEIDEL REAL ESTATE

THE WAY HOME | SINCE 1915



Enhancing our clients experience through exceptional service, open communication, and expert marketing knowledge has been a Weidel tradition since 1915. I am proud to carry on this tradition by providing my clients with experience, dedication, professional knowledge and personal attention. Please contact me for all your Real Estate needs. Buying or selling a home is one of the most important decisions you make in your life. You need a knowledgeable and trustworthy Realtor for that job. You can trust me with that. I have a proven track record of helping my clients achieve their goals and can make your real estate transaction smooth, easy and stress free and a pleasant experience.

Member, National Association of Realtors.
Member, New Jersey Association of Realtors.
Member, Mercer County Association of Realtors.
Member, TREND, multiple listings

**Prema Pinninti**
*Realtor / Sales Associate*

O: 609-921-2700
C: 908-938-4971
*ppinninti@weidel.com*

**WEIDEL.COM**

At the Courtyard | 190 Nassau St | Princeton, NJ 08540

## ఈ సంచికలో ప్రచురించిన కవితా విశ్లేషణ ల గురించి ...

గత రెండు సంచికల్లోనూ కథల గురించి, కథానిక లేదా స్కెచ్ ల గురించి మంచి ఉదాహరణలు చూసాం. శ్రీశ్రీ వ్రాసిన “అశ్వ మేధ యాగం” కథ గానీ, సత్యం శంకరమంచి అమరావతి కథల్లో “పుణుకుల సుబ్బాయ్” గురించి గానీ మనం విశ్లేషించేదేమీ కొత్తగా వుండదు. కథ చదివి దాని మంచి చెడులు మనమే తర్కించుకోగ లం. ఈ సంచిక కవిత్వం గురించి. మీలో కవిత్వం చదవడం మీద, వ్రాయడం మీద ఆసక్తి ఉన్నవాళ్ళకి ఉపయోగపడతాయనుకున్న కవితల్ని, కవుల్ని ఎంచుకున్నాం. అవి అజంతా వ్రాసిన “అగ్ని స్పర్శ”, “రోడ్లకు నమస్కారం” కవితలు, తిలక్ “కవిత-నవత”, అలాగే కుందుర్తి “నయాగరా” నుంచి -“మన్యం” కవితలు.

అయితే కవిత్వం కథల్లా కాక శబ్దార్థభావ రూప సౌందర్య భరితమయి వుంటుంది. కవి కొంతవరకూ భౌతిక, భావనా ప్రపం చాల అంచులలో తారాట్లడతాడు. అందుకే ఈ రకమయిన కవిత్వా న్ని అర్థం చేసుకోవడాని సమర్థులయిన మేధావుల సహకారం అవసరం.

ఈ సంచికలో ప్రచురించిన కవితల విషయానికి వస్తే ... కనిపించే ప్రపంచం వాస్తవం కాదని, వాస్తవంగా కనిపించే అవాస్త వం ముసుగు తియ్యటమే వాస్తవమని అన్న అజంతా వామ పక్ష వాదిలా అనిపిస్తాడు. కానీ లోతుగా చూస్తే కొంతవరకూ సాంప్ర దాయ జీవన మార్గానుసరణ మీద సానుభూతి కలవాడిగానీ అని పిస్తాడు. "క్షణ క్షణ సంహార క్రీడలో గతం వర్తమానం ఉదయా స్తమయాలు" అనడంలో "సూర్యాస్తమయాల మధ్య కాలం ఈ సర్వ జగత్తునీ భక్షిస్తోం”దన్న జగద్గురువుల మాట ధ్వనిస్తుంది. అందుకే అజంతా కవిత్వం శ్రీశ్రీ వంటి విప్లవవాదుల కవిత్వంలా కాక కొంత నైరూప్యతను సంతరించుకుని ఆబ్స్ట్రాక్ట్ స్వభావాన్ని పొందుతుంది.

అజంతా కవిత్వానికి ఆంగ్ల-ఆంధ్ర సాహిత్యాలతో గాఢ పరి చయం కలిగి, వృత్తి రీత్యా ప్రొఫెసర్, ప్రవృత్తి రీత్యా సాహితీ విమర్శ కులు అయిన శ్రీ చేపూరు సుబ్బారావు గారు అద్భుతమయిన విశ్లేషణ వ్రాసారు. ఈ విశ్లేషణలో ఉదాహరణలుగా అయన ఎంచు కున్న కవితల్ని వ్యాసం తరువాత ప్రచురించాము. ఈ విశ్లేషణ సహాయంతో ఈ కవితల్ని, అజంతా కవిత్వ స్వభావాన్ని బాగా అర్థం చేసుకునే వీలు కలుగుతుంది.

“నా అక్షరాలు ప్రజాశక్తులు వహించే విజయ పారవ తారాలు” అన్న తిలక్, “కవిత్వమొక ఆల్కెమీ – దాని రహస్యం కవికే తెలుసు” అని అంటాడు. భావ కవిత్వాన్ని, అభ్యుదయ కవిత్వంతో మేళవించిన ఆల్కెమిస్టు తిలక్. తిలక్ అభ్యుదయవాదే కానీ కమ్యునిస్టు కాదు. ఆయన వ్రాసిన త్రిమూర్తులు అన్న కవిత లో శ్రీశ్రీ గురించి ... “ ఈ మధ్య విదేశాల చవకబారు పానీయాలు సేవించి మత్తుగా పడుకున్నాడు ... మరి ఇప్పట్లో లేవడు ” అన్న మాట కమ్యూనిజం వంటి విదేశీ భావనల మీద తిలక్ అభిప్రాయా న్ని ఎత్తి చూపుతుంది. తిలక్-కవిత్వం పై శ్రీమతి వైదేహి శశిధర్ గారి విశ్లేషణతో బాటు – ఆమె ఉదాహరించిన “కవిత –నవత” కూడా ఇవ్వడం జరిగింది.

"కదిలేదీ కదిలించేదీ ... పెను నిద్దర వదిలించేదీ" (శ్రీ శ్రీ); విప్లవమే కానక్కరలేదు, కవిత్వం కూడా. శ్రీశ్రీ వ్రాసిన కవితలు ప్రజల్లో విప్లవపంథానే కాదు, కవిత్వభావనల్నీ రగిల్చాయి. దీనికి "నయాగరా" కవుల్లో కుందుర్తి ఆంజనేయులు ఒక ఉదాహరణ. అజంతా, తిలక్ ల కవిత్వంతో పోలిస్తే కుందుర్తి కవితల్లో ఆవేశం ఎక్కువ. అతనికి కమ్యూనిస్టు సిద్ధాంతం పై వున్న నిబద్ధత కొంత కారణం కావచ్చు. అతని కవిత గురించి కుందుర్తి మాటల్లోనే **“ఎర్రజండా నాయకత్వాన యీ సమాజ వ్యవస్థ మారాలని మా కవి తలో వుండే సందేశం”**. కుందుర్తి రచనలపై – ముఖ్యంగా అల్లూరి సీతా రామరాజు మన్యంపోరాటంపై వ్రాసిన “మన్యం” కవిత గురించి ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం గారి విశ్లేషణ, మన్యం కవిత ప్రచురిం చాం. దీనితో బాటు “నయాగరా” కవితల సంకలనం రెండవ ముద్ర ణ సందర్భంగా కుందుర్తి కవిత్వాన్ని గురించి అతని మాటల్లోనే చెప్పిన కొన్ని భావాల్ని ప్రచురించాం.

ఈ కవితలు-విశ్లేషణలూ చదివి మీకు ఈ కవులపై, వర్తమాన కవిత్వం పై ఆసక్తి కలిగితే మా ఈ చిన్ని ప్రయత్నం సఫ లమయినట్లే. ఈ ఉత్ప్రేరణతో మీరు తెలుగు జ్యోతికి ఓ మంచి కవిత పంపిస్తే ... ఎక్కువగా ఆశిస్తున్నామంటారా?

## అక్షర మాధ్యమం లో ఆబ్స్ట్రాక్ట్ చిత్రకారుడు అజంతా

శ్రీ చేపూరు సుబ్బారావు

అజంతా ఏ ఉద్దేశ్యంతో కవిత్వాన్ని సహస్రముఖి అన్నా అలా అనడం చాలా అర్ధవంతంగా గోచరిస్తుంది. పెద్దలు కవిత్వానికి ఎన్నెన్నో నిర్వచనాలు ఇచ్చారు. కానీ, కవిత్వం, నిర్వచనాలకు పూర్తిగా ఒదగనంత విస్తృతమైనదీ, లోతైనదీనూ. అంచేత దాదాపు అన్ని నిర్వచనాలు అసంపూర్ణాలూ, అర్ధసత్యాలూ. ఏది ఏమైనా, నిర్వచనంగా కాకపోయినా, మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. కవిత్వం వస్తుసంబంధి కాదు,గుణ సంబంధి.ప్రధానంగా దాని శబ్దార్థ భావ రూప సౌందర్యం కలిగించే ఉదాత్తమైన ఆనందానికి పాఠకుడు లేదా శ్రోత తన్మయుడై పోవాలి.

కవిత్వం గురించి అజంతా అభిప్రాయం, కవి ప్రపంచాన్ని చూపించాలే కాని తనను తాను బహిర్గతం చేసుకోకూడదని. అలా నమ్మినా, కవి ప్రపంచాన్ని చూపించే తీరులో తన దృక్పథం గోచరించక మానదు. తనను, తన దృక్పధాన్ని నిగూఢంగానే అయినా వ్యక్తపరచకుండా ఉండలేడు. కవి ప్రపంచాన్ని చూసే తీరులో అతని దృక్పధం లేకుండా ఉండదు కదా!

"వాస్తవ ప్రపంచాన్ని గాక కాలావధులకు అతీతంగా కలల పై పరిభ్రమిస్తున్న నైరూప్య ప్రపంచాన్ని (అంటే భావ ప్రపంచాన్ని ) ఆవిష్కరించటమే కవిత్వం చేయాల్సిన పని" అంటాడు అజంతా. ఇంకా, "మనిషిలో అంతర్భూతమై ఉన్న స్వప్న శక్తిని, స్వప్న శక్తి సార్వభౌమాధికారాన్ని వినిర్గతం చేయడం ద్వారా అతడు ఆశిస్తున్న కొత్త ప్రపంచాన్ని ఆవిష్కృతం చేయగలగాలన్నదే నా కవిత్వ పంథా"అంటాడు.

అజంతా స్వప్న శక్తి కాన్సెప్ట్ ను గురించి సరైన అవగాహన లేకపోతే ఆయన కవిత్వాన్ని సరిగా ఆస్వాదించలేము. స్వప్నానికి అర్ధముంటుంది. ఆకృతి అడ్డ దిడ్డం గా ఉంటుంది. ఆర్కిటెక్చర్ ఉండదు. స్వప్నగత అర్ధం సింబాలికల్-గా, మెటఫారికల్ గా ఒక ప్రచ్ఛన్నరూపం తో వ్యక్త మవుతుంది. Every dream is an unorganized poem. కవికి సంబంధించిన ప్న శక్తి అంటే ఒక intense imaginative faculty.కలకు ప్రేరణ ఏదో ఒక ఫీలింగ్:

ఆశ, నిరాశ, కోరిక, పగ, ద్వేషం, ఈర్ష్య, ప్రేమ, భయము, అసహ్యం, భద్రతా, అభద్రత-ఇలాంటి ఫీలింగ్ ఒకటి కాని మరికొన్ని ఫీలింగ్స్ తో కలిసి కానీ ఉండవచ్చు. కలకు, కవితకు, intense ఫీలింగ్ కామన్. కల కంటానికి ఫీలింగ్ సరిపోతుంది.అది ఎలా వ్యక్తమవాలో కల కనే వ్యక్తి స్వభావానికి, విద్యా సాంస్కృతిక నేపథ్యానికి కొంత వరకు తగినట్లు వ్యక్త మవుతుంది. కవికి సంబంధించిన స్వప్న శక్తి అంటే ఒక ఉద్విగ్న మానసిక స్తితి ని లేదా స్థితులను కవితలో వ్యక్తం చేసేప్పుడు కలలోలాగానే సింబాలికల్ గా, మెటఫారికల్ గా అందమైన పదచిత్రాల ప్రచ్ఛన్నత తో వ్యక్తం చేయగలిగిన శక్తి. కలలో లాగానే కవితలో మాటలు దృశ్యాలు సహకరించుకుంటవి. అంటే మధురాక్షర శిల్పంతో, రూపకాలంకార శోభితమయిన భాషతో పదచిత్రాల ప్రచ్ఛన్నతతో, నిర్మాణ కళా కౌశలంతో, సౌందర్యంతో స్వప్నశక్తి తో ఉద్బుదమైన భావావేశ సమాహారం కవిత్వం అన్నమాట.

కలలు కనాలి, కని తీరాలి, వాటి సాఫల్యతకు పరిశ్రమించాలి, తోటి జనులను పరిశ్రమింపజేయాలంటుంది అభ్యుదయ కవిత్వం. కలలు అంటే సదాశయాలతో ఉత్తేజితులై ఆశయ సాధనకు పోరాట పటిమ తో పరిశ్రమింప చేయాలంటుంది. కలలు కన్నా, వాస్తవ ప్రపంచాన్ని కవిత్వం లో ప్రతిబింబించాలంటుంది. వాస్తవ ప్రపంచ స్థితిగతుల అవగాహనల లోంచి ఈ కలలు రావాలంటుంది. మెరుగైన వాస్తవ స్థితి ఆవిర్భావానికి దిశా నిర్దేశం కవిత్వం చేయాలంటుంది అభ్యుదయవాదం. ఈ వాదంతో అజంతా పెద్దగా ఏకీభవిస్తున్నట్లు కనిపించడు. అభ్యుదయవాద కవిగా తనను తాను చేసుకున్నట్లుగా కనిపించడు. అయినా శ్రీశ్రీ అంటే విపరీతమైన అభిమానం. తన శ్రీశ్రీ అనే కవితలో

**"మహాకవి శ్రీశ్రీ ని ఒకసారి తలచుకుంటే చాలు**
**వాగ్దేవి ఆలయ ప్రాంగణంలో అక్షర మహోత్సవం చూడవచ్చు**
**అధర్మ నిధనం చేస్తున్న కావ్య ఖడ్గ విన్యాసాలు చూడవచ్చు."**




Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175. Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.

L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

ఇంకా, "గోమాత సాక్షిగా"అన్న కవితలో రావిశాస్త్రి కథాకథన కౌశలం, ఆయన సామాజిక దృక్పథం అజంతా మెప్పును గొప్పగా చూరగొంటవి : "**అశ్రు గంగా జలాలలో అగ్ని సుందరిని సృష్టించిన ఒకే ఒక కథకుడు అతడే, అతడే**" అని కీర్తిస్తాడు. వామపక్ష పక్షపాతం ఉన్న మానవ తావాది గా ఆయనను చెప్పుకోవచ్చు.

"అగ్నిస్పర్స"ఆయన వ్యక్తిత్వాన్ని ఆయన కవితా వైశిష్ట్యాన్ని పట్టిచ్చే కవితలలో ఒకటి. స్వప్నశక్తి ప్రధానమని తీర్మానించుకున్న అజంతా సిసలైన సృష్టి వాస్తవాన్ని స్వప్నశక్తి ద్వారానే అనుభూతం చేసుకోగలమని విశ్వసిస్తాడు. అంచేత స్వప్నశక్తిని లోకార్ధగ్రహణచక్షువుగా భావిస్తాడు. కనిపించేది వాస్తవం కాదని, వాస్తవం ముసుగు తీయడమే వాస్తవమని ఆయన నమ్మిక. వాస్తవం ముసుగు తీయడమంటే ఆయన ఉద్దేశ్యం వాస్తవం గా కనిపించే అవాస్తవం ముసుగు తొలగించటమనే. ఇలానే చెపుతుంది భారతీయ దర్శనం. అలా చెప్పట మనేది వేరు వేరు దృక్పథాల లోంచి కావచ్చు. వాస్తవ అవాస్తవాల పరిగణన లో మాత్రం, అంటే వాటి కాగ్నిషన్ లో సారూప్యత ఉంది

అజంతా ఏదో ఒక తాత్విక, ఆర్థిక, సామాజిక సిద్ధాంతానికి కట్టుబడి శోధనా స్వాతంత్ర్యన్ని తన కవితా కళ సార్వభౌమాధికారాన్ని కోల్పోయిన కవి కాడు. కవిగా ఆయన నిబద్ధత ప్రధానంగా కవిత్వానికే. ఇతర కవుల కవితలను చదివి జీవితం ఎడల, దాని విభిన్న అంశాల ఎడల వారి దృక్పథాలను గురించి విస్తృతంగా విశ్లేషణ చేయడానికి వీలున్నట్లు అజంతా విషయంలో వీలు కాదు. కారణం, ఆయన దృష్టిలో కవిత్వం పూర్తిగా అజ్ఞాతం, అజ్ఞాతం, స్వప్నమయం, మంత్రమయం. కవిత్వం ఆయనకు ఒక స్వప్న లిపి, మర్మక్రీడ, రహస్యోద్యమం. ఆయన కవితలు టెక్నికల్ కోడ్ లాంగ్వేజ్ పీసెస్ గా ఉంటవి. ఆబ్స్ట్రాక్ట్ పెయింటింగ్ లా ఉంటవి. నైరూప్య భావ ప్రకటన నిగూఢంగా ఉంటుంది. కోడ్ లాంగ్వేజ్ లో మాలికలు మాలికలు గా ఉన్న ఆయన కవితల్ని డీకోడ్ చేయగలిగితే దృశ్యాదృశ్యమైన భావాకృతులు దూరంగా సాగిపోతున్నట్లనిపిస్తవి. ఎబ్స్ట్రాక్ట్ పెయింటింగ్ నైరూప్యంగా ఒక భావస్పందనను, ఒక ఆవేశ స్థితిని ఎలా ఆవిష్కరిస్తుందో, అజంతా కవితలు కూడా అంతే. అపరిష్కృతంగా కనిపించే దృక్పథాలకు, భావ వీచికలకు, వెలుగు చీకటి కలిసిన మలిసంజ తెరపై ప్రాణప్రతిష్ఠ చేసినట్లు కనబడతవి. వాటి సౌందర్యం కంటికి పెద్దగా కనిపించకపోయినా స్వప్న శక్తితో జాగృతమైన మనోపటం పై వాటి ముద్రికలను వదలి పెడతవి. అక్షరమాధ్యమంలో అబ్స్ట్రాక్ట్ చిత్రకారుడు అజంతా. స్పష్టాస్పష్టం గానే అయినా ఆయన కవిత్వం లో నైరూప్య దృక్పథాలు ఒక కొన్ని దొరకకపోవు. శ్రద్ధాసక్తులతో చదివితే అవి అలరింపక పోవు. తన కవితలను, వాటి సౌందర్యాన్ని అనుభూతం చేసుకునే క్రమంలో పాఠకుడికున్న కష్టం అజంతాకు తెలియంది కాదు. ఇదంతా ఆయన తెలిసి చేసిన పనే. ఆయన మార్గం నూటికి నూరు పాళ్ళు తనకు నచ్చి ఎన్నుకున్న మార్గమే. ఆయన దాపరికం లేకుండా ధైర్యంగా చెప్పుకున్నాడు : "**నా కవిత్వం లో పూర్వ నిర్దేశిత భావాలకు అతీతమైన విపరీత, విలక్షణ, విశృంఖల ధ్వని వినవస్తుందని చెప్పటానికి నేను వెనుకాడటం లేదు.** "కంటికి కనిపించేది వాస్తవం ఎలా అయితే కాదో, అలానే ఆయన కవితల యాదార్థ్యం వాటి ప్రతిపదార్థాలలో దొరకదు. అంటే, ఆయన కవిత్వం సంక్లిష్ట సంకేత నిర్మితం, మార్మికం. ప్రత్యేకమైన అస్తిత్వరూపు రేఖలు లేకుండా బాహిరాక్షర సంకేత రూపాలలో నిక్షిప్తంగా కలిసిపోయిన అంతర్భావావేశం ఉంటుంది. అదే అజ్ఞాతం అజ్ఞాతం అంటే. దృష్టికి గోచరించి మనసును అలరించి త్రుటి లో గుర్తు పట్టే లోపుగానే కనుమరుగైపోవటం, పదే పదే అలా అనుభూ తమవటం స్వప్నమయం. స్పష్టా స్పష్టంగా తెలిసీ తెలియని అర్ధ గ్రహణస్థితిలో కూడా ఆనందం పొందటం. మంత్రమయమంటే. మనం ఆయన కవితలలో అర్థాన్ని వెతక్కుండా వాటి అక్షర ప్రవాహం లో దాగి సాగే మధుర శబ్ద ధ్వనులతో మనసును రంజింప చేసుకోవాలన్న మాట, ఆ మధుర ధ్వనులు సాక్షాత్కరింప జేసే దృశ్య భావాలతో కనువిందు చేసుకోవాలన్నమాట. డిలాన్ థామస్ కవిత్వం కూడా అంతే. అజంతా కవిత్వాన్ని అబ్స్ట్రాక్ట్, ఇంప్రెషనిస్ట్ పోయెట్రీ అనవచ్చునేమో. స్పష్టాస్పష్టం గానే అయినా అజంతా కవిత్వంలో ఆయన వ్యక్తిత్వాన్ని పట్టిచ్చే నైరూప్దృక్పథాలు కొన్ని దొరకక పోవని అనుకున్నాము కదా! అవును. అజంతా సంప్రదాయ వాది కాక పోవచ్చు. అంత మాత్రాన సంప్రదాయ జీవన మార్గానుసరణ యెడల కొందరు వామ పక్ష అతివాదులలాగా విపరీతమైన అసహనం కలవాడుగా కనిపించడు :

"పరిత్యాగి పరివేదన"లో

**"అమ్మనీ, నాన్ననీ ఒకసారి చల్లని హస్తాలతో నన్ను దీవించమను చల్లని వేళ నాకోసం భగవంతుడిని ప్రార్థించమను.** "డిజిల్యూషన్ డ్ విప్లవవాదేమో అనిపిస్తుంది.

**"ఎక్కడో బాధిత జన హృదయాలలో సంచరిస్తున్నట్లు కర్ణాకర్ణి గా విని ఎంత కంపించి పోయానో**

**ఎప్పుడు, ఏ రోజు ఏ దుర్వార్త విరుచుకు పడుతుందో అన్నదే ఇప్పుడు నా భయం, మౌనం గా నిట్టూర్పు విడుస్తాను. "**

- ప్రేళ్ళు ఇక్కడే

**"ఇంద్ర ధనస్సుల సౌందర్యాన్ని ఆరాధి స్తూనే**
**అసత్యాల అరణ్యం లో చిక్కుక పోయాను**
**గగన కుసుమ సౌరభం క్రింద స్పృహ తప్పి పడిపోయాను**

. . .

**రాత్రి వేళ స్వప్న కన్యకలను భూస్థాపితం చేయటం ఒక్కటే**
**ఇటీవల నా కార్యక్రమం** ( పరిత్యాగి పరివేదన)
**శకల వికల మైన స్వప్నాలపై మూర్ఛిల్లిన**
**మనిషి శరీరం వైపు చూసాను-** (గణితం : కలలు, కన్నీళ్లు)

అంతేకాదు,

**"వర్తమాన జీవితం అగమ్యం, అస్పష్టం, అగోచరం, అర్థరహితం"** అనడం చూస్తుంటే సమకాలీన సమాజాన్ని గతితార్కిక భౌతిక వాదదృష్టి తో చూస్తున్నట్లు కనబడదు. అలా చూస్తే అలా ఉండదు. ఒక దారిలో పరిష్కారాన్ని కోరుతూ ఉన్నట్లుగా ఉంటుంది. నా ఉద్దేశ్యం అలా చూడాలని కాదు. ఆయన అలా చూసినట్లు కనిపించటం లేదని చెప్పటం మాత్రమే.

అజంతా అంతర్ముఖుడైన వేదనాజీవిగా కనిపిస్తాడు.గతం ప్రతి దాని వర్తమాన అస్తిత్వాన్ని నశింపజేసి తనలో కలుపుకుని, తనను తాను నశింపజేసుకుంటుంది. "**వైరుధ్యాలను వెన్నెముకగా ధరించట**"మంటే వైరుధ్యాలతో, అసంగతాలతో నిండిన జీవితం గడపటమే. ఈ పరస్పర వైరుధ్య భావనను ఎడారి వానజల్లు నిజంతో మేళవించటంతో సమన్వయము సాధించటం జరిగింది. ఇది సత్యమే.జీవనగమన మార్గమే కాలగమనం కాకపోవటమేముంది? కాలంలోనే మన జన్మ, జరా మృత్యువులు. కాలంలోనే మన స్థితి లయలు. "క్షణ క్షణ సంహార క్రీడలో గతం వర్తమానం ఉదయాస్తమయాలు". ఉదయాస్తమయాల రూపంలో వ్యక్తమయే కాలం యొక్క సంహార క్రీడా కరవాలానికి గురవుతవి వర్తమాన గతాలు. ఆకలి, కామం, సాఫల్య వైఫల్యాలతో జాజ్వల్యమానమైన జీవితం చీకటి భస్మరాశులైపోవటం పరిణామాంతర్గత సత్యం. గతం ఇంకిపోయిన ఒక బ్రహ్మాండమైన చీకటి సముద్రం. వర్తమానం ప్రేళ్ళ మధ్య నుంచి నిరంతరం జారిపోతున్న క్షణక్షణాల సమూహాలు.

అజంతాను వామపక్ష పక్షపాతం కలిగిన మానవతావాదిగా చెప్పుకోవచ్చుననుకున్నాం కదా. ఆయన కవిత్వం నిండా చిందర వందరగా బాధాగ్నికుసుమాలు, ఖడ్గ ధారల మధ్య క్షతగాత్రుడైన మానవుని ఉజ్జ్వలత, రగులుతున్న గాయాల నుంచి జారుతున్న నెత్తురు చుక్కల వలె రాలుతున్న మనుష్యులు, జీవన కుడ్యాలపై ఆకలి ఆ కర్ణాంత విశాల నేత్రాలు, కన్నీళ్ళ లో ప్రేమికుల ప్రతిబింబాలు, చీకటి భస్మ రాశులు, ఎర్రని గాయాలపై సూర్య కిరణాల చిత్రలిపి (ఇవన్నీ ఆయన కవితల్లో వివిధ సందర్భాలలో వాడిన పదబంధాలు ) మొదలుగాగల మనసును కలచివేసే దృశ్యాలను చూడగలం. "**బాధ నా ముఖ చిత్ర**"మని నిట్టూరుస్తాడు. "**భయ విభ్రమాల మధ్య విషాద వాక్యం వలే సాగే జీవితం లో మృత్యువు ఒక్కటే నిజం**"అంటూ నిర్వేదం ప్రకటిస్తాడు.

అజంతా ప్రబలమైన భావస్వాతంత్ర్యభిలాషి. దుర్మార్గపు నియంత్రణలకు వ్యతిరేకి. వ్యక్తిఆలోచనా స్వాతంత్రయాన్ని ప్రభుత్వ, సామాజిక వ్యవస్థలు ఎంత నిర్దాక్షిణ్యంగా నియంత్రిస్తాయో తెలియజేసే అందమైన కవితా పంక్తులు చాలానే ఆయన కవిత్వంలో చూడగలం.

**"మనిషి ఆలోచనలపై చీకటి అంగరక్షకుల పాషాణ హస్తాలు చూశాను"**- (అగ్నిస్పర్శ)

**"శిక్షా వాక్యాలవలె నిలబడిన భవనాలు మనిషి భవిష్యత్తును ఉరి తీస్తున్న మనుష్యులు"**- (రోడ్లకు నమస్కారం)

**"నిషిద్ధాక్షరాల మధ్య నరబలి చూశాను** - (అగ్ని స్పర్శ )

చట్ట పరిరక్షణ పేర దారుణహింస, కసాయి దండనలపై పై పంక్తులలో జుగుప్స, అసహ్యం, బాధతో నిండిన ఆక్రోశాలను మనం చూడగలం. అసలు జీవితం ఇలానేమో ననే నైరాశ్యం కలుగుతుంది. "**చెట్లు కూలుతున్న దృశ్యం**"లో అంటాడు,

**"జీవితం ఎప్పుడూ ఇలా కన్నీళ్ళ ప్రవాహంగానే సాగుతుందనుకుంటాను"**

కానీ ఆశలు చావవు, ధైర్యం సడలదు. నమ్మకం నిలదొక్కుకుంటుంది. "రోడ్లకు నమస్కారం"లో అంటాడు:

**"మేఘు విచ్చిన్నమైన ఆకాశం క్రింద రోడ్ల పొడవునా**

**శిధిల వృక్షాలకు నమస్కారం చేస్తున్న పరివ్రాజకుడా"**

ఏదో దుఃఖపుజీరతో కలిసిన నిశ్శబ్దంలో శాంతిని కృతజ్ఞతా పూర్వకంగా, ఆర్ద్రహృదయంతో అనుభూతం చేసుకుంటున్న ఉదాత్త మానవుణ్ణి ఈ పంక్తులు మన ముందు ఆవిష్కరించటం లేదా? "స్వప్న లిపిలో"

**"అధ: పతితుడైన మనిషిని ఆప్యాయంగా లేవనెత్తు తున్న**

**కారుణ్య హస్తాలలో పృథ్వి పునర్వికసిస్తున్నదా"**

అంటూ ఆనందపడిపోతాడు. ఆవిధంగా మనిషి ఆశా నిరాశలు, ఆనందాలు, వేదనలు, భయవిభ్రమాలు, ధైర్యాన్ని కూడగట్టుకునే ప్రయత్నాలు అన్నీ ఆవిష్కరిస్తాడు అజంతా, తనదైన, తనదే ఐన శైలిలో.

అజంతా కేవలం మంచికవే కాడు. మంచి మేధావి. ముక్త కవితకు సారవంతమైన సమకాలీన భాష, సొగసైన ఆర్కిటెక్చర్ కావాలని గ్రహించిన వాడు. కవిత్వం స్వప్న లిపి అని, మర్మక్రీడ అని, రహస్యోద్యమమని మనసారా నమ్మిన వాడు. కాబట్టి ఆయన కవిత్వం లో అబ్స్క్యూరిటీ తప్పనిసరిగా వుంటుంది. అది ట్రాన్స్పరెంట్ చీకటి కంటే కొద్దిగా దళసరి గానే ఉంటుంది. ఒక్కొక్క సారి అస్పష్టత ను పరాకాష్ట కు తీసుకు వెడతాయి ఆయన కవితా చరణాలు. **"నాపై రువ్విన రాళ్ళు నా అక్షరాలూ"అన్న కవితలో**

**"అర్ధరాత్రి భీభత్సం మేలుకునేటప్పుడు**

**శూన్యం మీద శూన్యం గా కూర్చుని**

**రాలుతున్న నక్షత్రాల మీద నా గీతం రచిస్తాను".**

అయినా ఆయన కవిత్వం అలరిస్తుంది. అస్పష్టంగా ఉన్నా, ఆ పదచిత్రాల శోభ అది. అలానే ఆయన కవి తాచరణాలలోని అమలిన రూపకాలంకార సౌందర్యప్రకాశంలో మన నేత్రాలు జిగేలు మంటవి. **"నీ గది గోడలపై అగ్ని చక్షువులు నేనే"**అనే కవితలో ఒక పంక్తి

**"కాల మేఘాంచలాలపై వస్తున్నా మృత్యు రాధా చోదకుడు కావచ్చు".**

తన శ్రీశ్రీ అనే కవితలో

**"అధర్మ నిధనం చేస్తున్న కావ్య ఖడ్గ విన్యాసం చూడవచ్చు"** ఇటువంటి ప్రయోగాలు ఆయన శైలిని స్థిరీకరించే సక్తిమంతమైనవి. నా వరకు నాకు ఆబ్స్ట్రాక్ట్ పెయింటింగ్ కంటే ఆబ్స్ట్రాక్ట్ కవిత ఎక్కువ ఇష్టపడేదిగా ఉంటుంది. విసుగు పుట్టించే మూసలో గాక రసస్ఫోరకమైన సింబాలిజం తో రూపకాలంకార శోభితమైన అందమైన భాషతో ఆకర్షణీయమైన అబ్స్క్యూరిటీతో ఆయన కవితా పంక్తులు అగ్నిజ్వాలా కుసుమాలమాలలుగా అనుభూతమవుతవి. స్థూలంగా, సూక్ష్మంగా కాక పోయినా, ఆయన ఆవిష్కరించిన సాంద్రమైన భావ సంపుటి మనకు అందుతుంది.

మనకున్న అగ్రశ్రేణి తెలుగు వచన కవులలో ముందు వరుసలో ఆయనకు స్థానం వుంటుందనేది నిర్వివాదాంశం.

## అగ్ని స్పర్శ

**బాధాగ్ని** కుసుమాన్ని ఆఘ్రాణిస్తు న్నప్పుడే
క్షణాల మధ్య అగాధం లో స్వప్న చక్షువులకు నిషా
ఖడ్గ ధారల మధ్య క్షతగాత్రుడైనా అప్పుడు ఉజ్వలం గానే
ఉంటాడు
వైరుధ్యాలను వెన్నెముకగా ధరించిన నేను
ఎడారిలో వానజల్లుల రహస్యాన్ని ఏనాడో మౌనం గా
స్వీకరించాను
కాలం మరెవరో కాదు నేనే
క్షణ క్షణ సంహార క్రీడలో గతం, వర్తమానం,
ఉదయాస్తమయాలు
ఉన్మత్త క్షేత్రాలలో రాక్షసుల ఉచ్ఛ్వాస నిశ్వాసాలు
జీవన కుడ్యాలపై ఆకలి ఆకర్ణంత నేత్రాలు
కన్నీళ్లలో ప్రేమికుల ప్రతిబింబాలు
అన్నీ ఒకే దృశ్యం వెనుక చీకటి భస్మరాసులే !
కంటక చతురస్రాల మధ్య నిరీక్షణ అసహ్యం నాకు
నిరాశ నిట్టూర్పులు నిద్రారణ్యాలు నిషిద్ధం
ఆధునిక మానవుడు అనల నేత్రుడు కదా
హతుడు హంతకుడు అతడే

క్షణ క్షణ భీభత్సాలు నా అలంకారం
ఎర్ర దీపాలే జీవన సామాగ్రి
జీవన సంగ్రామంలో  క్షణం ఆలస్యం గా అడుగు పెట్టిన  నేను
చెట్ల ఆకులలో భీభత్సం చూశాను
మనిషి ఆలోచనలపై చీకటి అంగరక్షకుల
పాషాణ  హస్తాలు చూసాను
నిషిద్ధాక్షరాల మధ్య నరబలి చూసాను
ఎర్రని గాయాలపై సూర్య కిరణాల చిత్రలిపి చూసాను
భయ విభ్రమాల మధ్య విషాద వాక్యం వలే సాగే  జీవితం లో
మృత్యువు ఒక్కటే నిజం
హఠాత్తుగా  తలుపు తెరుచుకోవడం  మృత్యువు
నడుస్తున్న రోడ్డు మధ్యలో మటుమాయం కావడం మృత్యువు
శిరస్సు తెగిన దీపస్తంభం మృత్యువు
నగర ప్రాకారాల మధ్య ఫాక్టరీల జిహ్వాగ్రాల నుంచి వెలుబడే
నరవాసన మృత్యువు
మృత్యు గృహం లో నగ్నంగా
నిలబడిన క్షతగాత్రుడిని నేనే
బాధ నా ముఖ చిత్రం
బాదాగ్ని లో పునీతుడైన మనిషి పాద ధూళి లో
మరణానంతరం నేను పాడే స్వేచ్ఛా గీతాన్ని రచిస్తాను
అప్పుడే నా అక్షరాలకు నిషా
అగ్ని వృక్షం క్రింద రేపు నేను మరో మనిషిని

## రోడ్లకు నమస్కారం

నేను మాట్లాడే భాష పేరు
మృత్యు వాంఛ ప్రజ్వరిల్లుతున్న వేళ మనిషి  అంతరాంతరాలలో
రహస్య ద్వారాలు నోరు తెరుస్తున్న హోరు
నేను వ్రాసే కవిత్వం పేరు
శిరస్సు బ్రద్దలై ప్రవహిస్తున్న సెలయేరు

అక్షర హింస కవిత్వం కాదు  కనుక
అక్షర హర్మ్యాలలో ఉన్మత్తుని ఖడ్గ విన్యాసాలు ఆత్మహత్యా
సదృశం కనుక
ప్రచ్ఛన్న రాక్షసులకు దూరం గా
రోడ్లమీద నడుస్తూనే నేను కవిత్వం వ్రాస్తున్నాను

రోడ్లు నా ప్రాణం
నేను అన్వేషిస్తున్న రహస్య జగత్తు రక్త నాళాలు అవే
నరకద్వారాల మధ్య మనిషి అంతర్నేత్రాలు  చూడాలని ఉన్నదా ?
మనిషి లో మనిషి సంభాషణ వినాలని ఉన్నదా ?
సుడిగాలి సృష్టిస్తున్న నా చ హేతులను స్పృశించాల ని ఉన్నదా ?

రోడ్లు నా రహస్య సంకేతాలు
అదృశ్య హంతకులను సూర్య కిరణాలు శిక్షిస్తున్న వేళ
రోడ్ల భుజ స్కంధాలపై స్వేద బిందువులలో
నీ ప్రతిబింబం ఒకసారి చూసుకో !

రోడ్లు నా జీవన వ్యాకరణం
నడుస్తున్న ప్రతి మనిషీ నన్ను ప్రతిబింబిస్తున్న వాడే
ఒకే భాష ఒకే ఘోష ఒకే ఆకారం ఒకే ఆత్మకథ

స్వప్న ఖచితమైన  నా శరీరాన్ని రోడ్లకే అంకితం చేసాను కదా !
నా వెన్నెముక పొడవునా యుగయుగాల పాద పద్మాలు
జండాలు నినాదాలు జైళ్ళు సంకెళ్ళు ఆకలి కర్మాగారాలు
.మృత్యువు శయ్యాగారాలను చీల్చుకుని
సహస్ర ఖడ్గాలుగా విస్తరించిన నా బాహువులపై అడుగడుగునా
నేనే

నా చుట్టూరా మనుష్యులు
మనుష్యులను కబళిస్తున్న మనుష్యులు
సుఖదుఃఖాల మధ్య నిర్లిప్తంగా నడుస్తున్న మనుష్యులు
అరచేతులలో ఎదారులను మోసుకుని వస్తున్నా మనుష్యులు

Balaji Flowers Usa



Flowers:
Rose Garlands
Lilly Garlands
Milni & Exchange Garlands
Hair Dressings
Hand Ties
Flower Handings & Thorons
Barat & Engagement Garlands
Garlands Made in USA

Wedding Items:
Wedding Items
Rose Garlands
Lilly Garlands
Barat & Engagement Garlands
Mini & Exchange Garlands
Hair Dressings
Hand Ties
Flower Hangings & Thorons

Pooja Items:
Pooja Garlands
Pooja Flowers
Homan Items
Gift Items
Pooja Leaves
Other Wedding Items
Temple Garlands
Snacks

180 Talmadge Road Edison NJ 08817
(Inside IGO Indian Grocery Outlet)
Phone: 848-666-1080
www.balajiflowersusa.com

CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

శిక్షావాక్యాల వలే నిలబడిన భవనాలలో మనిషి భవిష్యత్తును ఉరి
తీస్తున్న మనుష్యులు
కన్నీళ్ళ వలె మెరుస్తున్న మనుష్యులు
రగులుతున్న గాయాల నుంచి నెత్తురు చుక్కల వలె రాలుతున్న
మనుష్యులు
అంతా నన్ను చీల్చుకుని వస్తున్నా వాళ్ళే
నా కన్నుల వెనుక రహస్య జలపాతాలను చేదించుకుని వస్తున్న
వాళ్ళే

రోడ్లు నా సర్వస్వం
నగరారణ్యాలలో అర్ధరాత్రి భయంకర అట్టహాసాలు వినాలని
ఉన్నదా ?
మనిషి సింహ సదృశుడిగా మారుతున్న దృశ్యం చూడాలని
ఉన్నదా ?
భ్రాంతి ని సంహరిస్తున్న నా చేతులను శృసించాలని ఉన్నదా?
రోడ్లు మలుపు తిరుగు తున్న చోట శిలావిగ్రహాల హెచ్చరిక ఒక
సారి వింటే చాలు
వంతెన క్రింద నీళ్ళలో కలల అలలపై నీ ప్రతిబింబం ఒకసారి
చూసుకో !

రోడ్లు నా ఇతివృత్తం
చీకటి హాలాహలాన్ని ఆస్వాదిస్తున్న వీధి మహర్షి నా
కావ్యనాయకుడు .

నేనెవరో తెలుసా
నాపై విషాద మేఘాలు రువ్వుతున్న వారెవరో తెలుసా
నన్ను వాగ్బంధనం చేస్తున్న వారెవరో తెలుసా
నన్ను రహోబిలం లో పడద్రోస్తున్న వారెవరో తెలుసా
నా మస్తిష్కాన్ని కాటు వేస్తున్న వారెవరో తెలుసా
జీవన సౌరభాన్ని నది వీధిలో వేలం వేస్తున్న వారెవరో తెలుసా
మేఘ విచ్చిన్నమైన ఆకాశం క్రింద రోడ్ల పొడవునా
శిధిల వృక్షాలకు నమస్కారం చేస్తున్న పరివ్రాజకుడా !
విధ్వంసక యంత్రాలను ఆలింగనం చేసుకుంటున్న సాహసికుడా
నీ చేతులను నీవే ఉరి త్రాళ్ళు గా మార్చుకుంటున్న వాడా
నీవు మరెవరో కాదు నేనే
నన్ను వెంటాడుతున్న దారుణ మారణ జ్వాలా హస్తాలను
హతమార్చగలనా నేను ?
మనిషి నిర్మిస్తున్న రాక్షస నగరం లో అతడే కాదు నేను కూడా
ఒక ఖైదీనే
న్యాయ పీఠాల మధ్య విష భాండం లో మనిషి పాదాల క్రింద
పాపభూయిష్టమైన భస్మరాసులలో
నేను కూడా ఉన్నాను

రోడ్లు నా చందస్సు
శిరస్సు బ్రద్దలై ప్రవహిస్తున్న స్వప్న జలాలలో స్వచ్ఛమైన మనిషి
ఒక క్షణం సాక్షాత్కరించినా చాలు

రోడ్లు కలసికొంటున్న చోట ఏదో కొత్త స్పృహ
కొత్త భాష ఆవిర్భావం అక్కడే
ధూళి వృక్షాలు రాల్చిన అక్షర కుసుమాలను అలంకారం గా
ధరిస్తాను
రోడ్లు నా నిఘంటువు , నా అక్షర ప్రపంచం అదే





# తిలక్ కవిత - "నవత  కవిత"

డా.వైదేహి శశిధర్

ఇంతకు మునుపు చాలా సందర్భాల్లో చెప్పినట్లు,నా అభిప్రాయం లో మంచి కవిత్వానికి లిట్మస్ టెస్ట్- విశ్లేషణ తో సంబంధం లేని మన సహజ స్పందన. ఒక మంచి కవిత చదివాక మనం ఉత్తేజితులమవ్వాలి. ఆ కవిత పదే పదే స్ఫురణకు రావాలి. అంతకు ముందు లేని ఒక కలవరం అనుభవం లోకి రావాలి.ఒక గొప్ప రసానందం లో తలమునకలవ్వాలి.ఇజాలకు, భావజాలానికి నిమిత్తం లేకుండా మనల్ని ఆ కవిత వెంటాడాలి. "అమృతం కురిసిన రాత్రి "నన్ను అలా వెంటాడిన పుస్తకాలలో ముఖ్యమై నది. అమృతం కురిసిన రాత్రి లో దాదాపు 90 దాక కవితలు ఉన్నాయి. అందులో ఇరవై పైగా కవితలు చాలా మంచి కవితలు. ఇప్పటికీ నన్ను వెంటాడే కవితలు. అటు వంటి ఒక కవిత గురించి న నా అభిప్రాయాల్ని సంక్షిప్తంగా పంచుకోవటమే ఈ వ్యాసం ముఖ్యోద్దే శ్యం.

ఈ సంకలనంలో ఆయన వ్రాసిన **నవత -కవిత** కవితకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ కవిత పూర్తిగా కవిత్వం గురించి కవితా త్మకం గా వ్రాసిన కవిత. సాధారణంగా కవిత్వం గురించి కవిత్వ తత్త్వం గురించి విమర్శనాత్మకంగా చర్చించటం, కవిత్వాన్ని నిర్వ చించటం, కవిత్వ లక్షణాలను సిద్ధాంతీకరించటం వంటివి విపుల మైన వ్యాసాలలో చేయడానికి ప్రయత్నం జరుగుతుంది. ఎందు కంటే కవిత్వపు విస్తృతి అటువంటిది. అంత విపులంగా సమగ్రంగా కవిత్వాన్ని గురించి సిద్ధాంతీకరించటానికి ప్రయత్నించినా నిజానికి ఒక గణితపు ఫార్ములాని నిరూపించినట్లు కవిత్వపు ఫార్ములాను నిరూపించలేము. ఎందుకంటే కవిత్వం హృదయ సంబంధి. కేవలం అనుభవైకవేద్యమైనది. ఇంతటి లోతైన, విస్తృతమైన కవిత్వాన్ని, కవిత్వ తత్వాన్ని గురించి ఒక పరిమితమైన కవితలో చెప్పడం సాధ్యమా? అది కూడా కవితాత్మకంగా! సాధ్యమే అని నిరూపించే కవిత, నవత -కవిత.

నిజానికి మంచి కవిత్వం ఎలా ఉండాలో తెలియాలన్నా, ఏది కవిత్వం కాదో తెలియాలన్నా ఈ కవిత చదవాలి. వర్ధమాన కవులకి ఒక పొయెటిక్ గైడ్ లాంటిది ఈ కవిత. ఈ కవిత ఎత్తుగడే ఎంతో అర్ధవంతం గా ఉంటుంది.

**"మిత్రమా కవిత ఉన్నప్పుడే నవత రాణిస్తుంది**
**అసలు కవిత లోనే నవత కూడా ఉంది"**

-అంటారు. ఎంతటి గొప్ప భావాన్ని అయినా, ఒక వినూత్నమైన, అభ్యుదయమైన విషయం అయినా కవితాత్మకంగా, రసస్ఫోరకం గా, హృదయాన్ని తాకేటట్లు చెప్పలేకపోతే అది రాణించదు అని ఆయన ఉద్దేశ్యం. అంటే ఇక్కడ కవిత్వానికి కేవలం ఒక నవ్యమైన భావమే కాకుండా శిల్పం, అందమైన నిర్మితి ఎంత అవసరమో చెప్పకనే చెబుతున్నారు. అంతేకాదు అసలు కవిత లోనే నవత కూడా ఉంది అని ఆయన అనడం లో అర్ధం-నిజమైన కవిత లో కవి తాలూకు తనదైన ఒక శైలి, తనదైన ఒక అనుభూతి, అభి వ్యక్తి, ఒక సిగ్నేచర్ ఉంటుంది, ఉండాలి. అదే కవిత్వానికి నవ్యత్వా న్ని ఆపాదిస్తుంది. అయితే నవ్యత్వం పేరిట చేసే ప్రయోగాల గురిం చి తన అభిప్రాయాన్ని ఖరాఖండి గా ఈ కవిత లో చెపుతారు కూడా

**"కానీ మోడరన్ గా ఉందామనీ, ఏదో అందామనీ**
**తనకే తెలియని అస్పష్టపు అనుభూతిని**
**అర్ధం లేని ఇమేజరీ తో కలగా పులగపు వర్ణనలతో**
**డిలాన్ థామస్ కు చేతగాని అనుకరణలతో**
**ఒకదేశం నిర్దేశం లేని వాక్యాల వికారంతో**
**ఎందుకు బాధిస్తావు నన్ను,బాధ పడతావు నువ్వు "**

కవిత్వం పట్ల తిలక్-కు ఉన్న సమగ్రమైన దృష్టి, పటిష్ట మైన అభిప్రాయాలు, విశాల దృక్పధం ఈ కవితలో ప్రస్ఫుటం గా చూస్తాం. నవత ఉండాలంటూనే నవ్యత్వం పట్ల చేసే అయోమయ ప్రయోగాల్ని నిర్మొహమాటంగా ఖండిస్తారు. అంతే కాదు కవిత్వం ఎలా ఉండ కూడదో, ఏది కవిత్వం కాదో నిర్దుష్టమైన అంచనా తో ఆయన ఈ కవితలో చెపుతారు.

**"ఆధునికత ఉన్నంత మాత్రానా ప్రతిదీ శిరోధార్యం కాదు**
**... మాటలు పేర్చటం కవిత కాదు,మంత్రం తంత్రం అసలే కాదు**
**... అంత్యప్రాసలు వేసినంత మాత్రాన ప్రోసైక్ భావం పోయెట్రీ అవదు."**

ఎంత చక్కగా చెప్పారు! ఎంతటి అవగాహన, గమనింపు లేకపోతే ప్రోసైక్ భావం పోయెట్రీ కాదని అంటారు. నిజానికి చాలా మంది కవులు చేసే పని అదే. ఒక ప్రోసైక్ భావాన్ని పోయెట్రీ అనుకొనే చట్రం లోంచి బయట పడలేకపోవటం. కవిత్వంలో అస్పష్టత గురించి తిలక్ ఈ కవిత లో చాలా గొప్పగా చెపుతారు. అస్పష్టత - ట్రాన్స్పరెంట్ చీకటి లా ఉండాలంటారు. ఎంత అందమైన, అర్థవంతమైన, ఔచిత్యమైన పోలిక! చెప్పాల్సిన విషయాన్ని ఒక్క మెటఫర్ ద్వారా ఎంత అందంగా సులభ గ్రాహ్యం చేసారు! అలాగే కవి అనుభూతి ఆ పాఠకుడి హృదయానికి హత్తుకోవాలి అంటారు. కవిత్వ లక్షణాల్ని చెప్పకనే చెప్పిన అందమైన కవితా పంక్తులు మరి కొన్ని ఈ కవిత లో చూద్దాం :

**"కవిత కొత్త అనుభవాల కాంతి పేటికని తెరవాలి, కదలించాలి**

**ప్రతి మాటకీ శక్తి ఉంది,పదును ఉంది**

**ప్రతి చిత్రణ కి అర్థం ఉంది,ఔచిత్యం ఉంది "**

అందుకే కదా చేయితిరిగిన కవి చేతిలో సామాన్య పదాలు కూడా చంద్రకాంతి ని ప్రతిఫలించే మణిదీపాల్లా ధగ ధగలాడతాయి!

అంతే కాదు

**"కవిత్వం ఒక ఆల్కెమీ**

**దాని రహస్యం కవికే తెలుసు "**

- అని తేల్చేస్తారు !

నిజానికి తిలక్ కి ఆ రసవిద్య తెలిసినంతగా చాలా తక్కువ మంది కవులకు తెలుసని నా నిశ్చితాభిప్రాయం. తిలక్ ఈ కవితని చాలా అందమైన,అర్థవంతమైన వాక్యాలతో ముగిస్తారు :

**"కవిత్వం అంతరాంతర జ్యోతిస్సీమల్ని బహిర్గతం చేయాలి**

**విస్తరించాలి చైతన్య పరిధి**

**అగ్ని చల్లినా అమృతం కురిసినా అందం ఆనందం దాని పరమావధి"**

అంటూ

నా అభిప్రాయంలో కవిత్వలక్షణాన్ని ప్రయోజనాన్ని ఇంత సరళంగా, ఇంత అందంగా, ఇంత నిశితంగా, ఇంత సునాయాసంగా ఒక కవితలో నిర్వచించిన కవి మరొకరు లేరేమో. తిలక్ కేవలం మంచి కవిత్వాన్ని మాత్రమే మనకివ్వలేదు, కవిత్వాన్ని గురించిన తన సునిశితాభిప్రాయాల్ని ఒక చక్కని కవితాత్మకమైన థీసిస్-లా ఈ కవితలో స్పష్టం చేసారు. అంతే కాదు ఒక మంచి కవిత ఎంత వైయక్తికమో అంత సార్వజనీనం. కవి వైయక్తిక అనుభూతి సాంద్రమైన కవిత్వీకరణ ద్వారా పాఠకుల వైయక్తిక అనుభూతిగా ట్రాన్స్ఫర్ అవడమే సార్వజనీనత. తిలక్ కవితలలో ఈ సార్వజనీనత మహా ఆకర్షణీయంగా ఒదిగిపోవటం మనం చూస్తాం. దానికి కారణం ఆయన భావుకత, తనదైన కవిత్వీకరణ, అద్వితీయమైన శైలి, అద్భుతమైన మెటఫర్లు, గొప్ప ఆర్ద్రత, తన అనుభూతి ఆకారాన్ని సజెస్టివ్ గా పాఠకులకు హత్తుకునేట్లు చేయ గల శక్తి, ఏ ఇజానికి బంధింపబడక సర్వస్వతంత్రతతో మానవీయ స్పందనతో కవిత్వం వ్రాయగలగడం. ఆయన కవితలు గొంతెత్తి పాడుకున్న ప్రతిసారీ అమృతం కురిసినట్లే ఉంటుంది. వెన్నెల జలపాతాల్లో తడిసినట్లు ఉంటుంది. పరిమళపు తుఫానులలో చిక్కుకున్నట్లు ఉంటుంది. ఒక గొప్ప ఆనందో ద్వేగానికి లోనవుతూ కొన్ని వందల సార్లు ఆయన కవితలు చదువుకోవటం నా స్వానుభవం.

అందుకే శ్రీ శ్రీ అన్నట్లు

ఆయన -

**కవితా సతి నొసటన నిత్య**

**రస గంగాధర తిలకం !!**



## నవత కవిత

**కీ. శే. శ్రీ దేవరకొండ బాల గంగాధర తిలక్**

మిత్రమా
కవిత ఉన్నప్పుడే నవత రాణిస్తుంది
అసలు కవిత లోనే నవత కూడా ఉంది

కానీ మోడరన్ గా ఉందామనీ ,ఏదో అందామనీ
తనకే తెలియని అస్పష్టపు అనుభూతిని
అర్ధం లేని ఇమేజరీ తో కలగా పులగపు వర్ణనలతో
డిలాన్ థామస్ కు చేతగాని అనుకరణలతో
ఒకదేశం నిర్దేశం లేని వాక్యాల వికారంతో
ఎందుకు బాధిస్తావు నన్ను, బాధ పడతావు నువ్వు !

"రాత్రి రెండో జాములో రెండు కత్తుల్ని తిన్నాను
గుండు మీద గుండె మీద సల్ఫ్యూరిక్ ఆసిడ్ పోసుకున్నాను
నా పెదవుల్ని కత్తిరించి నీ వీపు మీద అతికాను
ఈ నిముషం లో విషం లో నా నేత్రాలు సువర్ణ ఝషాలు "
ఇలా రాయడం కొత్తగా గమ్మత్తుగా ఉంటుంది, కానీ ఇది నాన్సెన్స్
ఇది పసితనం ప్లస్ వెర్రితనం ఇంటూ డికడేన్స్
ఈ కషాయం వికటిస్తుంది
ఈ వ్యవసాయం వెర్రితలలు వేస్తుంది

కవిత్వంలో అబ్స్క్యూరిటి కొన్ని సందర్భాలలో ఉండొచ్చును
కానీ పాఠకుడికి నీ అనుభూతి ఆకారం అందాలి హత్తుకోవాలి
అది ట్రాన్స్పరెంట్ చీకటై ఉండాలి,నిన్ను పలకరించాలి

కవిత కొత్త అనుభవాల కాంతి పేటికని తెరవాలి ,కదలించాలి
ప్రతి మాటకీ శక్తి ఉంది ,పదును ఉంది
ప్రతి చిత్రణ కి అర్థం ఉంది ,ఔచిత్యం ఉంది
గులకరాళ్ళ డబ్బా మోగించి గొప్ప సంగీతం అని డబాయించకు
అలిగి నన్ను శపించకు ,అన్నా నీ మీద నాకు కోపం లేదు

గంతలు కట్టినంత మాత్రాన గాడిద గుర్రం కాదు
ఖద్దరు ధరించిన ప్రతివాడూ గాంధేయుడు కాదు
ఆధునికత ఉన్నంత మాత్రానా ప్రతిదీ శిరోధార్యం కాదు
ఆహార్యం మార్చినంత మాత్రాన సామాన్యుడు మహారాజవడు
అంత్యప్రాసలు వేసినంత మాత్రాన ప్రోసైక్ భావం పోయెట్రీ అవదు
కవిత్వం ఒక ఆల్కెమీ దాని రహస్యం కవికే తెలుసు
కాళిదాసు కు తెలుసు ,పెద్దన్న కు తెలుసు
కృష్ణ శాస్త్రి కి తెలుసు, శ్రీ శ్రీ కి తెలుసు

ఈ కాలం లో బతుకు ఈ ప్రపంచాన్ని ప్రతిఫలించు
ఇంటి కున్న కిటికీ లన్నీ తెరచి అన్ని పవనాల్నీ ఆహ్వానించు
నువ్వు చెప్పేదేదైనా నీదై వుండాలి ,నీ లోంచి రావాలి -చించుకుని రావాలి

మాటలు పేర్చటం కవిత కాదు ,మంత్రం తంత్రం అసలే కాదు
మళ్ళీ ఈ నాడు చిత్రకవితల్నీ అయోమయ బంధాల్నీ
పునరుద్ధరించకు
నిగ్రహ ప్రగ్రహాలు లేని భావాశ్వాలని బరి మీద వదలకు

అన్నా ! కవిత్వం అంతరాంతర జ్యోతిస్సీమల్ని బహిర్గతం చేయాలి
విస్తరించాలి చైతన్య పరిధి
అగ్ని చల్లినా అమృతం కురిసినా అందం ఆనందం దాని పరమావధి

# నయాగరా - అభ్యుదయ ప్రస్థానంలో తొలిమజిలీ

**ఆచార్య శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం**

నేను 'నయాగరా' కవితా సంపుటాన్ని చదువుతున్నప్పుడు అలవోకగా నా మనస్సులో **'కనపడలేదా మరో ప్రపంచపు - కణకణ మండే త్రేతాగ్ని**' అన్న శ్రీశ్రీ మహాప్రస్థాన గేయ చరణాలు నినదించాయి. ఆ గేయంలో 'త్రేతాగ్ని' ప్రతీకకు అర్థం వేరు, ఈ స్మృతిలోని తాత్పర్యం వేరు. బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం గారలు ముగ్గురు కలిసి- ఒక్కొక్కరూ మూడేసి ఖండకావ్యాల చొప్పున - సంకలనంచేసి ప్రచురించిన 'నయాగరా' నాకు త్రేతాగ్నిలా అనిపించింది. ఈ సంపుటి అభ్యుదయ కవితా ప్రస్థానంలో ఒక మజిలీ; 'అభ్యుదయ కవితా యుగంలో అచ్చయిన తొలికావ్యం.'

(1)"శ్రీశ్రీ 'మహాప్రస్థాన' సంపుటిలో సమస్తదేశములకు, ప్రపంచ మానవులకు సంబంధించిన సంఘటనలను, అనుభవములను మాత్రమే వర్ణించినాడు. ప్రత్యేకముగా కొన్ని దేశములలోని ఉద్య మముల నీతడు స్వీకరించలేదు. శ్రీశ్రీ వదిలిన యీ యంశమును తరువాతి అభ్యుదయ కవులు స్వీకరించిరి. 1944 లో వెలువడిన 'నయాగరా' కవితా సంపుటి ఈ ధోరణికి ప్రతినిధి వంటిది ... సీతారామరాజు మన్య విప్లవము, దండి సత్యాగ్రహమున పాల్గొన్నందున ప్రభుత్వముచేత యావజ్జీవ కారాగార శిక్ష విధింపబడిన విప్లవనాయకుడు ఠాకూర్ చంద్రసింగ్ వీర చరిత్ర మున్నగు సంఘటనలు వీరి కవితా వస్తువులైనవి. అంతేకాక పారీస్ వీధులు, చైనా లోయలు, బర్మా అడవులు, మాస్కో గేట్లు, సోల్జర్లు, టాంక్ డ్రైవర్లు, గెరిల్లాల గుంపులు, కొడవలి పదును, 'ఎర్రజెండా' సమ్మెట పెట్టు నిప్పుల గొంతుక మున్నగునవి వీరి గేయములలో స్థానమేర్పరచుకొనినవి. శ్రీశ్రీ స్వీకరించిన **'జగన్నాథ రథ చక్రములు'**, **'అవతారము**'లోని యముని మహిషపు లోహ ఘంటల వంటి సంకేతములు కాక, వాస్తవిక సంఘటనలు, నగ్నానుభూతులు స్వీకరింపబడినవి. అభ్యుదయ కవిత్వ వికాస దశలో గమనింపదగిన మజిలీ 'నయాగరా' కవితా సంపుటి. రమణారెడ్డి గారన్నట్లుగా- శ్రీశ్రీ కల్పించింది వాతావరణం మట్టుకే కాగా 'నయాగరా' కల్పించింది ఆ వాతావరణంలోని స్థూల రేఖలు" 'నయాగరా'లోని కుందుర్తి ఆంజనేయులుగారి కవితా ఖండాలను గురించిన సమీక్షే యీ వ్యాస తాత్పర్యం. కుందుర్తి తమ కవితా స్వభావాన్ని పేర్కొంటూ అన్నమాటలు ముందు మనవి చేస్తాను.

(2)"**ఆ రోజుల్లో కుండ పోతగా ఆవేశం కుమ్మరించడమే కవిత్వమనే వాదం మాది. దీనికి తోడు ఎర్రజండా నాయకత్వాన యీ సమాజ వ్యవస్థ మారాలని మా కవితలో వుండే సందేశం. కమ్యూనిష్టు మానిఫెస్టోను మించిన ఉత్తమ కవిత్వం ప్రపంచంలో లేదని మేం వాదిస్తూవుంటే సంప్రదాయవాదులైన కవి మిత్రులు కొందరు నిర్ఘాంతపోయి వింటుండే వారు. వాళ్లు రసమనీ, వ్యంగ్యమనీ ధ్వని అనీ పూర్వ అలంకారిక పారిభాషిక పదాలు వాడుతూ వుంటే వాటిని ఆధునిక కవిత్వానికి అన్వయించి చెప్పేపని నాదిగా వుండేది. ... అభ్యుదయ కవిత్వం నయాగరా రోజులనుండి ఎన్నో మలుపులు తిరిగి మజిలీలు దాటి, ఎంతో దూరం ప్రయాణం చేసింది. ... ఇప్పటి విప్లవకవుల వీరావేశాన్ని చూస్తుంటే అది ఒక ఋజురేఖలో కాకుండా ఒక వలయాకార పరిధి మీద తిరుగుతూ మళ్లీ అదే స్థానానికి వచ్చిందా అనిపిస్తుంది.**"

ఈ మాటల్ని బట్టి మనకు తెలిసే విషయాలు ప్రధానంగా మూడు. **ఒకటి**: 'నయాగరా'లోని ఆంజనేయులుగారి కవిత్వానికి, అభ్యుదయ కవిత్వానికి ఆది ధర్మమైన, ఆవేశం మొదటి లక్షణం. **రెండు**: సామ్యవాద సిద్ధాంతానికి సంబంధించిందే కవితా వస్తువు. **మూడు**: ప్రాచీనాలంకారికులు చెప్పిన పారిభాషిక పదాలతోను, ప్రక్రియా నిర్వచనాలతోనూ, ప్రమాణాలతోను వీరి కవితాన్ని పరిశీలించటం కాకుండా కవిత్వానికుండే మౌలిక ధర్మాలను దృష్టిలో పెట్టుకొని గమనిస్తే ఈ కవిత్వంలోనూ కవితాంశ కనపడుతుంది. మరొకటి కవితా లక్షణం కాకపోయినా చారిత్రక సత్యం. ఈనాటి విప్లవ కవిత్వంలో కనపడే ఆవేశం ఆనాటి అభ్యుదయ కవితారంభ దశలో వెలువడిన ఆవేశంలాంటిదే. ఈ అంశాలు నయాగరా కవిత్వ

స్వభావ, స్వరూప, ప్రమాణ, ప్రాశస్త్యాలను క్రమంగా నిరూపిస్తున్నాయని తెలుసు కోవడం సులభం.

కుందుర్తి కవిత్వానికి ప్రజోద్యమాల చైతన్యం ప్రాణం. ఆ చైతన్యానికి స్పందించి వెలువడేదే ఆయన కవిత్వం.(3) "సాధారణంగా నేనెన్నుకొనే కావ్యవస్తువులు చైతన్యవంతమైన ప్రజోద్యమాలకు సంబంధించినట్టివిగా వుంటాయి. ఏదో ఒకరూపంలో ఆనాటి పాలక వ్యవస్థమీద ప్రజలు చేసిన తిరుగుబాటు నా హృదయంలో చైతన్యస్ఫోరకములై నన్ను ఆపాదమస్తకం కదిలిస్తాయి. వాటి జయాప జయాలతో నిమిత్తం లేదు. ... రాజకీయ నాయకుల సిద్ధాంత భేదాలతో నాకు నిమిత్తం లేదు. గాంధీజీ తన అహింసా దృష్టితో చూచి కాదన్న మాత్రాన అల్లూరి సీతారామ రాజు మహావీరుడు కాకుండా పోడు. అదే విధంగా కమ్యూనిష్టు సిద్ధాంతవేత్తలు కాదన్నంత మాత్రాన గాంధీజీ తన వుద్యమాల ద్వారా ప్రజలలో తెచ్చిన చైతన్యానికి చరిత్రలో స్థానం లేకుండా పోదు. ఈ దృష్టితో చూచిన పుడు ఎన్నిలోపాలువున్నా ప్రజలలో ఉవ్వెత్తుగా పొంగిన చైతన్య మహాసముద్రతరంగాలన్నీ నాకు కావలసిన చుట్టాలే. ప్రేమకవిత్వాన్ని వదలిన తరువాత తెలుగు కవిత్వంలో విజృంభించింది ప్రధానముగా వీరరసము. దానికితోడు అత్యధిక సంఖ్యాకులైన సామాన్య ప్రజానీకపు విముక్తికి సంబంధించిన ఊహలో ఉన్నటువంటి కరుణరసం అంతర్వాహినిగా వుండనే వున్నది. ఆధునిక కాలంలో వచ్చిన కవిత్వమంతా ఈ రెండింటి సమ్మేళనమే" అన్న వాక్యాలు కుందుర్తి కవితాసమీక్షకు పనికి వచ్చే ప్రమాణ సూత్రాలు.

కుందుర్తి కమ్యూనిష్టు సిద్ధాంతాలకు కట్టుబడినా, వాటిని మించిన మానవతావాదాన్ని మన్నించినవాడు. ప్రజాఉద్యమాలు ఏ ప్రాంతానికి సంబంధించినా ఏ సిద్ధాంతాలను ఆశ్రయించి నడిచినా ఆయన ఆదరాభిమానాలను చూరగొన్నాయి. కుందుర్తి విప్లవం ఒక రాజకీయ సిద్ధాంతానికి కట్టుబడింది కాదు, అభ్యుదయ పథానికి అంకితమైనది. పీడితప్రజ చేసే ఉద్యమం ఆయన కవితకు ఊపిరి, కుందుర్తి వ్యక్తిత్వం అభ్యుదయ సాహిత్యంలో ప్రత్యేకత సాధించుకున్నది ఈ ప్రవృత్తి వికాసంతోనే. అందువల్లనే ఆయన మానవతా వాదాన్ని మన్నించిన మార్క్సిస్టు కవిగా మన్ననలు పొందుతున్నారు.

కుందుర్తి కవితా ప్రవృత్తిని తీర్చి దిద్దింది ఆయన ప్రయోగ శీలం. (4)"ఆధునిక తెనుగు కవిత్వానికి సంబంధించి నేను ప్రతిపాదించి ప్రచారం చేసిన మరొక ముఖ్య విషయము కథా కావ్య సిద్ధాంతము. దీనికి ఆద్యుడైన శ్రీశ్రీ మొదలుకొని బాల గంగాధర తిలక్ వంటి అనేక మంది ప్రముఖులు అంగీకరించటానికి ఇష్టపడక పోయినా ఆధునికుల రచనలును జాగ్రత్తగా పరిశీలిస్తే ఇది ఇప్పటికే చాలావరకు చాల చోట్ల ప్రవేశించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. నేననేది ప్రతి ఒక్క కవీ బృహత్కావ్యాలే రాయాలని కాదు. కొందరికి అంత శక్తి కూడా లేకపోవచ్చు, కాని **'పూర్ణమ్మ కథ'**, **'విదూషకుని ఆత్మహత్య'**, **'బాటసారి'**, **'భిక్షువర్షీయసి'** మొదలగు వాటిలోవలె కథాంశమేదైనా వుంటేనే నాకు బాగుంటుంది. ఈమాత్రం కథాంశం కూడా లేని కవితలు కేవలం ప్రబోధ గేయాలు, వర్ణనాత్మక రచనలుగా సాహిత్యంలో వుండవచ్చు. కాని, రసపోషణ మొదలగు కావ్య లక్షణాలకు ఇవి అంతగా సరిపోవని నా అనుమానం." అన్న కుందుర్తిగారి మాటలిక్కడ గమనింప దగినవి.

ప్రబోధం, వర్ణనం, కథనం - అనే మూడు పద్ధతుల్లో మూడవ పద్ధతిని గూడా అభ్యుదయ సాహిత్యంలో సాధించే ప్రయోగాన్ని కుందుర్తిగారు సమర్థించారు. మార్గదర్శకాలైన రచనలు వెలయించారు. అయితే, కుందుర్తి కథనం పురాణ కథనం కాదు, ప్రబంధ కథనం కాదు, అది ఒక విధమైన కథా సమీక్షనం, కథను కథగా చెప్పటం ఆయన ధ్యేయం కాదు, కథలోని వస్తువును కవితామయంగా వ్యాఖ్యానిస్తూ కథా సూత్రాన్ని అంతస్స్రోతస్వినిగా ప్రవహింపజేయటం ఆయన రచనాస్వభావం.

**"మతానికి నవాబు పెట్టిన ముద్దు పేరు**
**ఆనాటి రజాకారు**
**తెలుగుజాతి గుండెమీద**
**కుంపటిలా రజాకార్లు గ్రామాలను మండించారు**
**దండించారు; పాపం పండించారు,**
**తల్లి ఒడిలోకి తరలిపోనున్న తెలుగునేల చెక్కమీద**
**దండయాత్ర చేశారు**
**నవాబు దర్బాల రాజ్యం ఏక ఖండగా**
**స్వతంత్రంగా ఉండాలని వాదించారు."**

ఇలా సాగిన **'తెలంగాణా'** కావ్యరచనం కథాకథనమే ప్రధానంగా కలది అనుకోలేం. ఒక ఇతిహాసాన్ని సమీక్షించే సాహిత్య చరిత్రకారుని

కవిత్వ సముల్లాసమనకుంటాం. కథ కవితా శైలిలో మజ్జనోన్మజ్జ నం చేయటం కుందుర్తి కావ్యశిల్పం. అందుకే **'తెలంగాణ'** ఒక కొత్త రకం కథా కావ్యం.

కుందుర్తి కథా కావ్య రచనా ప్రవృత్తి ఆయన కవితకు సమీక్షా దృష్టిని ప్రసాదించింది. ఈ లక్షణం మొదటి కావ్యం అయిన 'నయాగరా'లో కనపడుతుంది. ఒక కవి భావి కవితా జీవితంలో పండించుకొన్న ప్రయోగ శిల్పాల బీజావస్థ తొలి కవితల్లో కనప డటం సహజం. బీజమే ఒక మహా వృక్షానికి తొలిరూపం.

నయాగరాలో ఆంజనేయులుగారి మొదటి కావ్యఖండం 'మన్యంలో'. ఇందులో వస్తువు అల్లూరి సీతారామరాజు విప్లవం. దాన్ని కథగా రాస్తే నవల కావచ్చు. పెంచిరాస్తే ప్రబంధం కావచ్చు. కుందుర్తి దాని కథను చెప్పటానికి వ్రాయలేదా కావ్యం! విప్లవ తత్వాన్ని చెప్పటానికి వ్రాశారు. "సమిష్టి సత్యాగ్రహం దేశాన్ని సకలం ముంచెత్తిన రోజులు" అంటూ పూర్వరంగాన్ని సూత్రబద్ధం చేశారు. **'మన్యంలో, తిరుగుబాటు, ప్రభుత్వం విరగబాటు అణి చేసిన, గొడ్డలి పెట్టు'** అని ప్రస్తావనను నిర్వహిస్తూ కథా తత్వాన్ని సూచ్యార్థ సూచనంగా అందించారు. **'మదరాసునుండి, మలబారు నుండి, తోలుకవచ్చిన సైన్యంలో కమాండరిన్ చీపులు, శివాల యం గోడమీద, చెక్కించిన, విగ్రహాలు'** - ఇందులో కథా ఉంది, శిల్పమూ ఉంది. కమాండరిన్ చీపులకథ చివరి మూడుముక్కల్లో అలంకార ధ్వని నాశ్రయించి అద్భుత శిల్పాన్ని ప్రదర్శించింది. ఇటువంటి సంగ్రహ సమీక్షలో కుందుర్తి కవితాశక్తి అణుశక్తిలా ప్రత్యక్షమౌ తుంది. **'బంధించిన, బానిసత్వ, విచ్ఛేదక వీరమూర్తి, విప్లవ శరదాకాశం, వెలిగించిన విద్యుద్దీపం, రామరాజు హృదయంలో, రగిలిన స్వాతంత్ర్యేచ్ఛ'** అనే భాగంలో ఆవేశం ఉంది, వర్ణనం ఉంది. వీరుణ్ణి ఆశ్రయించి కథాస్మృతి ఉంది. **'మన్య విప్లవం, మా చరిత్రలో, వీచిన ఝంఝానిల వీచిక'** అనటంలో సమీక్షాత్మకమైన ప్రబోధం ఉంది. మొత్తానికి **'మన్యంలో'** కవిత కుందుర్తి కవితలో ఉన్న కథాత్మక, వర్ణనాత్మక, ప్రబోధాత్మక చైత న్యానికి సూక్ష్మదర్శిని. ముప్పేటగా సాగిన కవితా గుణస్ర వంతులకు సంగమతీర్థం.

**'జయిస్తుంది'** ఖండకావ్యం కుందుర్తి కవితావేశానికి ప్రతిని ధి. వస్తు స్వభావాన్ని బట్టి రచనా ప్రవృత్తిని, ప్రక్రియా ప్రస్తారాన్ని సారించటం కుందుర్తిగారికున్న సహజ గుణం. శ్రీశ్రీ 'మరోప్రపంచం' గేయచ్ఛాయల్లో నడిచిన ఈ కవిత విప్లవ సైన్య ప్రగతికి దుందుభి. శ్రీశ్రీ గేయంలో గతి నాశ్రయించి ఆవేశం ఉరకలెత్తింది. **'జయిస్తుంది'** కావ్యం వచన కవితా ఖండిక. అంతర్లయతో నిండిన భావోద్వేగం దీనికి ప్రాణం!

**"గతకాల కథల్లో లేందీ**
**కన్పించే నేటిది కాందీ**
**మరో ప్రపంచపు**
**మహదాశయమే**
**మార్గదర్శిగా**
**నడిచే**
**సైన్యం**
**కదలిన**
**కనక రథంలా**
**వదలిన**
**బ్రహ్మాస్త్రంలా**
**ఫెళఫెళ ఫెళఫెళ**
**నడిచే**
**విప్లవ సైన్యం**
**జయిస్తుంది జయిస్తుంది"**

ఈ ఖండికలో శ్రీశ్రీ రచనలో ఉన్న కదను లేదు; కాని కుందుర్తి రచ నలో కనపడే పదనువుంది. శ్రీశ్రీ నాదవంతమైన జలపాతాన్ని సృష్టించాడు; కుందుర్తి రాళ్ల గుళ్ల మధ్య ఒంపులు తిరుగుతూ ఒడుపుగా పారే సెలయేటిని సృష్టించాడు. ఒకటి గేయ గతివల్ల సాధ్యమైంది; మరొకటి వచనగతివల్ల సాధ్యమైంది. ఒకటి ఆలోచ నను ఆవేశంలో అంతర్భవింప చేస్తుంది. అక్కడ శబ్దం వెంట అర్థం పరుగెడుతుంది. ఇక్కడ అర్థంవెంట శబ్దం అనుసరిస్తుంది. అక్కడ శ్రవణానందంతో కవితానందం శ్రుతి కలుపుతుంది; ఇక్కడ కవితా నందం మననానందంగా మలుపు తిరుగుతుంది. ఒకటి ఆబాల గోపాలాన్ని వెంట తీసుకుపోతుంది; మరొకటి బుద్ధిజీవుల్ని పలక రిస్తుంది. అందువల్లనే కుందుర్తిగారన్నారు - **"వచనకవిత్వం మొదలగు ఈ రూపాలు కొద్దో గొప్పో చదువూ సంస్కారం గల మధ్యతరగతి ప్రజలను మాత్రమే ప్రబోధితం చేయగలుగుతాయి-"** అని.

**'తరువాత'** కావ్యఖండిక అంతర్లయతో ఆలోచనను రంగ రించి చేసిన రచన. గతితార్కిక భౌతిక వాదానికి కవితారూపాన్ని

కల్పించిన ప్రయోగం. శ్రీశ్రీ దేశ చరిత్రల ప్రభావం దీనిమీద బలంగా ఉంది. అందులోకంటె కొన్ని అంశాలను సుస్పష్టరేఖలతో వాచ్యం చేసే యత్నం ఇందులో కనపడుతుంది.

**'అన్యాయం అక్రమమూ**
**సంఘంలో చదరంగం**
**పరస్పరం దొమ్మీ దోపిడి**
**ఆరంభించని**
**ఆదియుగంలా**
**మంచి మీద బ్రతకమంది!'**
**'అందరికీ**
**అవకాశాలూ**
**సరిపోయే వస్తూత్పత్తి**
**పంపిణిలో సమాన భాగం**
**కోరుకోను హక్కుందట'**

ఈ ఖండికలో ప్రతిపాద్యాంశానికున్న ప్రాధాన్యం ప్రతిపాదన విధానానికి లేదు. వస్తువు నలంకరించి స్పష్టతకు దూరంకావటం ఇష్టంలేకపోవటమే కుందుర్తినీ కృతినిలా రచింపచేసింది.

కవిత్వపుశైలి సామాన్యప్రజల సంభాషణస్థాయికి రావాలనే లక్ష్యంతో కలం పట్టిన కవి శ్రీకుందుర్తి. ఈలక్ష్యం గేయంతో సాధించటం, బుర్రకథల వంటి ప్రక్రియలతో సాధించటం తేలిక అనికూడా కుందుర్తికి తెలుసు. అయినా వచన కవితకు ఆశక్తిని సాధించాలని కుందుర్తి సాహిత్య జీవితలక్ష్యం. కుందుర్తి కవితా శైలి తెలుగుదనంలోని బలాన్ని పుంజుకున్న పలుకుబడులతో సరళంగా సాగుతుంది. మనసులోనుండి దూసుకొనివచ్చే భావాలకు ఛందస్సుల వేషాలు వేయకుండా, రంగలాస్యం చేయించకుండా, శ్రీరంగనీతులు చెప్పకుండా, చురుకుతనంతో చలాకీతనాన్నీ, సమీక్షాగౌరవంతో సౌజన్యశీలాన్నీ, సూటిదనంతో సౌకుమార్యాన్నీ, ఆవేశంతో ఆలోచననూ, అంతర్లయలో అంతర్నియమాన్నీ, కథతో బోధనూ, వక్రోక్తితో వ్యంగ్యాన్నీ, వాస్తవంతో వర్ణననూ, విప్లవంతో వివేకాన్నీ, మార్క్సిజంతో మానవత్వాన్నీ, సమ్మిళితంచేసి వచన కవితా ప్రపంచంలో ప్రముఖాచార్య పీఠాన్ని ఆక్రమించిన శ్రీకుందుర్తి సాహిత్య యాత్రలో మొదటి మజిలీ **'నయాగరా'**. ఈ జలపాతంలో ప్రభవించిన విద్యుత్తే కుందుర్తి కృతుల నిండా వెలుగు వాకలుగా ప్రవహించింది. (అక్షరాల ఆలోచనలు: యువభారతి సౌజన్యంతో)

(1) ఆధునికాంధ్ర కవిత్వము. డా॥ సి. నారాయణరెడ్డి పుట 695
(2) 'నయాగరా' - ద్వితీయ ముద్రణ పీఠిక - శ్రీకుందుర్తి
(3) కుందుర్తి కృతులు - పీఠిక - శ్రీ కుందుర్తి పుటలు 3 - 4
(4) కుందుర్తి కృతులు - పీఠిక - శ్రీ కుందుర్తి పుట 3

## మన్యంలో

కీ.శే. శ్రీ కుందుర్తి ఆంజనేయులు

సమిష్టి
సత్యాగ్రహం దేశాన్ని
సకలం ముంచెత్తిన రోజులు
మన్యంలో
తిరుగుబాటు
ప్రభుత్వం విరగబాటు
అణిచేసిన
గొడ్డలి పెట్టు
రాచరికపు బాటల్లో
రాజుకున్న కారుచిచ్చు

మన్నుతిన్న పాముల్లాంటి
మన్యం వీరుల గుండెల్లో
రేగినై ప్రళయ ప్రళయంగా
తుఫాను సహస్రాలు
అమాయక హృదయాల్లో
రగిలి విప్లవ జ్యోతులు
మన్య సముద్రంలో
చెలరేగిన అవమాన
బడబాగ్ని జ్వాలకు
రాజుకున్నై ప్రభుత్వ భవనాల్

రాజధాని నగరంలో
మా చేసిన
మన్యవిప్లవం దేశానికి
మార్గదర్శి
దిగి వచ్చిన వెలుగుబాట
సెంటు జార్జి
కోట చెవుల్ చెదిరించిన
విప్లవ దుందుభి!
'మిరపకాయ తపాలా'కు
మిలిటరీ తుపాకి బారులు

సమాధానం చెప్పలేక
సగం చచ్చి కూచుంటే
తెనుగు రాజు
కరకు దనం
తెలిసింది ప్రభుత్వానికి
న్యాయం బురఖా తగిలించిన
ప్రభుత్వానికి పట్టు గొమ్మలు
విప్లవాన్ని విరిచెయ్యను
ముఠాదార్ల శపథం!
ముఠాదారీ ముసుగుల్లో

జరిగే
అక్రమాలకు
విరుగుడు మన్య విప్లవం
మన్యంలో ప్రభుత్వానికి
మలేరియా చలి జ్వరం
పట్టుకొని బాధిస్తే
విజృంభించి నిప్పుల కంఠం
వినిపించిన విప్లవ గీతం
వినేసరికి
బెదిరిపోయి
ప్రభుత్వానికి తెల్ల గుడ్లు
పడినై
మదరాసు నుండి
మలబారు నుండి
తోలుక వచ్చిన సైన్యంలో
కమాండరిన్ చీఫులు

శివాలయం గోడమీద
చెక్కించిన
విగ్రహాలు!
మన్యంలో పేరుకున్న
మత్తంతా విదిలించిన
మా హృదయాలు
కదిలించిన
దిగంతాలు మండించిన
దీపికలై శౌర్యాగ్నులు
ప్రచండమైన మన్య విప్లవం
అనామకంగా
వీచిన ఒక
చిరుగాలి తరంగంగా
చేసింది ప్రభుత్వం
వ్రాసింది రికార్డుల్లో
మూసేద్దా మని లోకం కళ్లు!

రాజద్రోహంగా, నేరంగా
దోపిడిగా, దొమ్మీగా
చరిత్రలో వ్రాసుకున్న
చేదస్తపు వ్రాతలకేం -
మన్య విప్లవం
మా చరిత్రలో
వీచిన జంఝూనిల వీచిక!
విదళించిన వీరుని ఖడ్గం
పగ పట్టిన పాము బుసా
చూపించిన విప్లవ మార్గం
సామ్రాజ్యపు
కత్తుల వానకు
పట్టించిన స్వర్ణ ఛత్రం
అధికారపు అన్యాయమ్ములు
అడ్డించిన రక్షా కవచం!
మన్యవిప్లవం

మా చరిత్రలో
వీచిన జంఝూనిల వీచిక!
బంధించిన
బానిసత్వ
విచ్ఛేదక వీర మూర్తి
విప్లవ శరదాకాశం
వెలిగించిన విద్యుద్దీపం
రామరాజు
హృదయంలో
రగిలిన స్వాతంత్ర్యేచ్ఛ!
మన్యవిప్లవం
మా చరిత్రలో
వీచిన జంఝూనిల వీచిక!

## "నయాగరా" గురించి కుందుర్తి మాటల్లో ...

ఆ రోజుల్లో నయాగరాను గ్రంథ సమీక్షలో తిట్టని పత్రిక గానీ, చదివిన వారిలో తిట్టని పాఠకుడు గానీ లేడు. ఇదిచాలా వాదోపవాదాలకు తావిచ్చిన కావ్యం కావడం వల్లనే దానికి అంత పేరు వచ్చింది తరువాత కాలంలో. గాంధీ గారిని చూడని మహా నాయకులున్నట్లు నయాగరాను చూడని గొప్ప కవులు యిప్పుడు చాలా మంది వున్నారు. అప్పట్లో యీ కావ్యం చదివిన వారిలో యిది కవిత్వం కాదన్న వారే అధిక సంఖ్యాకులు. కవిత్వం అని ఒప్పుకున్న వారు కూడా యిది కమ్యూనిస్టు కవిత్వం అని విశేషణ పూర్వకంగా ఒప్పుకున్నారు. ఇకపోతే కమ్యూనిస్టు పార్టీ సభ్యులూ అభిమానులు మాత్రమే దీనిని కాస్తో కూస్తో ఆదరించారు. ఆ రోజుల్లో కుండ పోతగా ఆవేశం కుమ్మరించడమే కవిత్వమనే వాదం మాది. దీనికి తోడు ఎర్ర జండా నాయకత్వాన యీ సమాజ వ్యవస్థ మారాలని మా కవితలో వుండే సందేశం. కమ్యూనిస్టు మానిఫెస్టోను మించిన ఉత్తమ కవిత్వం ప్రపంచంలో లేదని మేం వాదిస్తూ వుంటే సంప్రదాయవాదులైన కవి మిత్రులు కొందరు నిర్ఘాంతపోయి వింటుండే వారు. వాళ్లు రసమనీ, వ్యంగ్యమనీ, ధ్వని అనీ పూర్వ ఆలంకారిక పారిభాషిక పదాలు వాడుతూ వుంటే వాటిని ఆధునిక కవిత్వానికి అన్వయించి చెప్పేపని నాదిగా వుండేది. కీ. శే. మా రామదాసు ఒక వికటాట్ట హాసంలాంటి నవ్వు నవ్వి, వాళ్లకు జవాబు చెప్పేశేవాడు. ఇక మా సుబ్రహ్మణ్యం తనకు పూర్తిగా తెలియని, ఎదుటి వాడికి అసలే అంతుబట్టని విధంగా గంటలు గంటలు వుపన్యసిస్తుండే వాడు. ఇదంతా ప్రతిరోజు సాయంత్రం గుంటూరు బ్రాడీపేటలో రైలు పట్టాల మీద జరిగే సమావేశాల్లో జరుగుతుండేది. ఈ నిరంతర చర్చల పర్యవసానంగా ఆ రోజుల్లో చాలామంది యువకవులు అభ్యుదయ వాదం వైపు మొగ్గారు. ఆరోజుల్లో మేం సాధించిన సత్ఫలితాల్లో యిదొకటి. ఈనాటివలె సంప్రదాయ వాదులను లక్ష్య పెట్టకుండా అభ్యుదయ వాదులైన కవులు ముందుకు పోయే అనుకూల పరిస్థితి ఆనాడు లేదు. అప్పుడు వారిని ఎక్కడికక్కడ ఢీకొని యుద్ధాలు చేయవలసిన అవసరం వుండేది. అభ్యుదయ కవిత్వం నయాగరా రోజులనుండి ఎన్నో మలుపులు

తిరిగి మజిలీలు దాటి, ఎంతోదూరం ప్రయాణం చేసింది. ఇప్పటి విప్లవకవుల వీరావేశాన్ని చూస్తుంటే అది ఒక ఋజురేఖలో కాకుండా ఒక వలయాకార పరిధి మీద తిరుగుతూ మళ్లీ అదే స్థానానికి వచ్చిందా అనిపిస్తుంది. నయాగరాలోని కవిత్వం గురించి తరువాత కాలంలో వచ్చిన సహృదయ సద్విమర్శ శ్రీ కె. వి. రమణారెడ్డి గారు చేసినది. శ్రీశ్రీ కేవలం సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ఆకాశ మార్గాలలో ఎవరికీ అందకుండా విహరిస్తుంటే, నయాగరా కవులు భూమ్మీదికి దిగి యిక్కడి పరిస్థితులను అర్థం చేసుకొని వాటికి కావ్యత్వం యిచ్చారని వ్యాఖ్యానించారు. మన్య విప్లవం, ఠాకూర్ చంద్రసింగ్‌వంటి సంఘటన పూరితమైన కావ్యవస్తువులు వున్నందువల్ల ఆ వ్యాఖ్యానం చాలా వరకు నిజమనిపించింది. తరువాత నేను ప్రతిపాదించిన కథా కావ్య సిద్ధాంతానికి కూడా యివే మూల బీజాలు అయివుండవచ్చు. (రెండవ ముద్రణ 1975)





## Spring is King

Chinmayi Chittamuri
Grade 4, North Brunswick

A long cold winter is melting away,
A single red bird was spotted yesterday.
Through the mist, the sun is peeking,
Squirrels are rising out of their holes and acorn seeking.
There is a new life that has begun to the fields,
grasslands and woods,
Little kids wander around wearing shirts, hoods
and pocketful of goods.
In just a few weeks the rivers will start to flow,
Fireflies and dragonflies will begin to glow.
There is still a cold breeze in the spring air,
Winter is gone but the snowflakes are there.
Summer is only a few months away,
Soon kids can spend lots of time on their driveway.
Spring helps us in many different ways,
And blesses us with happy and fun days.
When water from sprinklers spray
Birds sure will ballet.
We always enjoy the spring,
Because it is the season's king.
Spring is the best season ever,
Let's cherish it forever.



కన్య కలము

నా పేరు కన్య, నాకు 9 years. నేను తెలుగు నేర్చుకుంటున్నాను. నాకు తెలుగులో ఏమి ఇష్టం అనేది చెప్తాను.

నాకు NTRamaRao సినిమాలు చాలా ఇష్టం. శ్రీ కృష్ణ తులాభారం, శ్రీ కృష్ణావతారం, [illegible] పాండవవనవాసము ఇంకో చాలా NTRamaRao సినిమాలు చాలా సార్లు చూశాను. NTRamaRao action నాకు చాలా ఇష్టం. NTRamaRao కృష్ణుడి action నాకు చాలా ఇష్టం. నాకు కృష్ణుడు ఇష్టం, వేణువు music ఇష్టం.

NTR పాత సినిమాలు ఎన్ని సార్లు చూసినా, first time చూసినట్లు అనిపిస్తుంది. నా opinion లో NTR world లోనే best actor.

- కన్య -

---

"సింధు, సాక్షి, దీపాలకు బియ్యం డబ్బులిచ్చిన సచిన్." పేపర్లో న్యూస్ గట్టిగా చదివాడు వసంత్. "బియ్యం డబ్బులు కాదురా గాడిదా - బియండబ్ల్యు లు" సరిదిద్దాడు వివేక్.

"పాట పాడతాను – తాళం వేస్తారా/" అని అడిగింది ఒ భార్య. అలాగే అని పాట మొదలు పెట్టగానే గది తలుపుకి తాళం పెట్టి వెళిపోయాడు భర్త.

## న్యూ జెర్సీ లో TFAS ఆగష్టు 15 న డా. గరికపాటి నరసింహ రావు గారి ప్రసంగం

డా. గరికపాటి నరసింహ రావు గారి ప్రవచనం ఆగష్టు 15 న న్యూ జెర్సీ తెలుగు కళా సమితి అధ్వర్యములో, సౌత్ ప్లైన్ ఫీల్డ్ సాయి దత్త పీఠం లో మహా అద్భుతం గా జరిగింది. మన తెలుగు వాళ్లంతా తండోప తండాలు గా వేంచేసి, గురువు గారి ప్రవచనాన్ని తిలకించి, విని ఎంతో ఆనందించారు.

ద్వి సహస్రావధాని గా ప్రఖ్యాత పొందిన డా. గరికపాటి గారు అసాధారణ సమర్ధులని మరొక సారి నిరూపించుకున్నారు. కిక్కిరిసిన సాయి దత్త మండపం లో జనాల నందరిని దాదాపు మూడు ఘంటల సేపు మంత్ర ముగ్ధులై ఆకట్టుకున్న ఘనత ఆయనకే దక్కింది. ఆ శుభ దినం మన భారత 70 వ స్వాతంత్ర దినం కావడం కూడా మన అదృష్టం. సుమారు 7PM డా. అవధాని గరికపాటి నరసింహరావు గారు మన భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పిదప సాయి దత్త పీఠమంతా పర్యవేక్షించి, సాయి భగవానుని ఆశీర్వ చనాలు తీసుకున్నాక, TFAS అధ్యక్షులు శ్రీ గురు ఆలంపల్లి గారు సభ కార్యక్రమాన్ని ఆరంభించారు. శ్రీ మధు అన్నా గారు, గరికపాటి గారి ని సభా ముఖంగా పరిచయం చేశారు. సత్య నేమాన గారు పూల గుచ్చంతో గరికపాటి గారిని సన్మానించారు.

డా. గరికపాటి గారు, స్ట్రెస్ మానేజ్ మెంట్ అనే టాపిక్ మీద అనర్గళంగా అనేక దైనందిన అనుభవాలు కూడుకొని, సరదాగా, ఎన్నో హాస్య ప్రసంగాలతో సభికులనందరిని ఆహ్లాద పరచారు. కొన్ని ఉదాహరణలు చెప్పుకోవాలంటే, ముఖ్యంగా ఆయన హైద్రాబాదు లో ఫ్లాట్ కొనడంతో - జగమంతా మిధ్య అనే విషయం అర్ధమైందన్నారు. అంటే, ఈ ఫ్లాట్ కొన్నాక అందులో ఎంత భాగం నిజంగా స్వతమంటే చివరికి ఏమి లేదని తేలింది - అంటే గోడలు గాని, చూరు గాని, చివరికి నేల, స్థలం గాని, పూర్తిగా స్వంతం కాక పక్క వాళ్ళ అనుమతి లేకుండా ఏమి చేయలేమని తేలింది. ఇలాంటి ఎన్నో ప్రహసనాలతో కడుపుబ్బించి, జనాన్ని ఆకట్టు కొన్నారు. జనమంతా గరికపాటి గారిని మళ్ళీ మళ్ళీ రావాలని, ప్రసంగిచాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేయడానికి ముందుకు వచ్చిన పెద్దలందరికి, ముఖ్యంగా శ్రీదేవి పులిపాక గారు, రోహిణి కుమార్ గారు, రాయపూడి సుధాకర్ గారు, న్యూయార్క్ లైఫ్ వారికి, మరియు సాయి దత్త వాలంటీర్లు అందరికీ TFAS సంస్థ ప్రత్యేక ధన్యవాదములు ప్రకటించారు. తెలుగు కళా సమితి ప్రెసిడెంట్ శ్రీ గురు ఆలంపల్లి గారు డా. గరికపాటి వారికి జ్ఞాపిక పత్రం ఇచ్చి ప్రశంసించారు. ఇంతటి సదవకాశాన్ని కలిగించిన సాయి దత్త పీఠానికి, తెలుగు కళా సమితి వాలంటీర్లలకి శ్రేదేవి జాగర్ల మూడి గారు ధన్య వాదములు పలికారు. ఈ కార్యక్రమం ఇంత సక్సెస్ కావడానికి తెలుగు కళా సమితి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సర్వశ్రీ గురు ఆలంపల్లి, మధు అన్నా, సత్య నేమాన, శ్రీ దేవి జాగర్లమూడి, రేణు తాడేపల్లి, ఇందిరా వంగల, అమ్ము విద్యా సాగర్, రంగా మాడిశెట్టి, శ్రీనివాస్ భరతవరపు గారు, ఏంతో కృషి చేశారు. శ్రీ చివుకుల ఉపేంద్ర గారు, డా. గరికపాటి నరసింహ రావు గారిని శాలువాతో సన్మానించారు. తెలుగు కళా సమితి ప్రెసిడెంట్ గురు ఆలంపల్లి సాయి దత్త పీఠం శ్రీ రఘు శంకరమంచి గారి తరఫున పవన్ సోమయాజుల గారు, అందరిని అభినందించి విందు భోజనాలకి ఆహ్వానించారు. (తెలుగు కళా సమితి కార్యదర్శి నివేదిక )







... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Satya Nemana**
**79 Oak Creek Rd,**
**East Windsor, NJ 08520**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

************************************************************************************************

Pediatric and Adolescent Care Associates

## Ravi S. Chennapragada, MD, FAAP

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

▪ *Two convenient locations* ▪

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*